కోడెగిత్తలతో కుర్రాళ్ళ కుస్తీ

పశువుల పండుగలో పట్టీల కోసం పోరాటం
సంప్రదాయ జల్లికట్టులో తుడా చైర్మన్

చంద్రగిరి, జనవరి 26 ప్రభాతవార్త: కోడె గిత్తలతో కుర్రకారుకుస్తీ రసవత్తంగా సాగింది. సంక్రాంతి సంబరాలలో అరు దైన ఘట్టం పశువుల పండుగను గ్రామీణయువత ఉత్సహాంగా జరుపు కున్నారు. మండల పరిధిలోని రామిరెడ్డిపల్లిలో తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి శుక్రవారం జల్లికట్టు సంబరాలను ప్రారంభించారు. పాడి రైతు ఎద్దుకు కట్టిన పట్టీని ఒడిసి పట్టుకోవడం కోసం పోటెత్తిన పౌరుషంతో యువత కోడెగిత్తలను నిలువరించేందుకు చేసినసాహస కృత్యంలో పలువురు స్వల్ప గాయాలపాల య్యారు. జల్లికట్టు సంబరాలకు వందలాది పాడి ఆవులను, ఎద్దులను ముస్తాబు చేశారు. ఏడాదికి ఒకమారు పాడిరైతులు జరుపుకునే పశువుల పండుగ రోజున ఏరువాకలో తమకు చేదోడుగా నిలిచి పండిన పంటలను ఇంటికి చేర్చే కాడెద్దులకు పూజలు జరిపించి వాటిలోని ఉత్సాహాన్ని, పౌరుషాన్ని వెలికితీయడమే లక్ష్యంగా జల్లికట్టు సంబరాలు నిర్వహిస్తారు. ఈ క్రమంలో పాడిరైతు తన ఎద్దు కొమ్ములకు ఒక చెక్కతో అందంగా మలచబడిన పట్టీని కట్టీ జనంలోకి వదలిపెడతాడు. పశువుల పండుగలో ఎద్దు కొమ్ములకు కట్టిన పట్టీ కోసం పోరాటం చేసి దక్కించుకోవడం గర్వకారణంగా భావిస్తారు. మండలం పరిధిలోని పరిసర గ్రామాల ప్రజలతో పాటు, పరిసర మండలాల నుండి పెద్ద ఎత్తున జల్లికట్టు సంబరాలను తిలకించేందుకు పెద్ద ఎత్తున యువకులు తరలి వచ్చారు. పంచాయతీ సర్పంచ్, మార్కెట్ యార్డు చైర్మన్ కొటాల చంద్రశేఖర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ కొటాల పద్మజ ఆధ్వర్యంలో ప్రజలకు మంచినీరు, మజ్జిగతో పాటు భోజన సౌకర్యం కల్పించారు.

తిరుపతి - చిత్తూరు
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

చెవిలో.. 'లిల్లీ'... ఒకటే లొల్లి...!

పుంగనూరు,చౌడేపల్లి లో ఘరానా మోసం...బోర్డు ఎత్తేసిన ఎలీ లిల్లీ..
-రూ.10కోట్లతో పరారైన నిర్వాహకులు

మా యాప్‌ద్వారా మెడిసిన్ కొంటే మీ డబ్బును రెట్టింపు చేస్తాం... ఇందులో మోసం లేదు దేశ విదేశాల్లో మా యాప్‌కు మంచి పేరుంది...వందలు చెల్లించి వేలల్లో లాభం పొందండి...అతిగా కష్టపడకుండా సులువుగా లక్షాధికారి అయ్యే తంత్రం మా యాప్‌కు ఉందంటూ...కొందరు నమ్మబలికి నిలువునా ముంచేసిన వైనం...తొలుత వందల్లో తర్వాత వేలు లక్షల్లో యాప్‌ద్వారా చెల్లించి పక్‌ధమ్ లక్షాధికారులుకావాలన్న జనంఆశలపై ఎలీ...లిల్లీ యాప్ నీళ్ళు చల్లింది... ప్రపంచస్థాయిలో పేరున్న ఎలీ లిల్లీ యాప్‌లో పెట్టుబడులు పెట్టిన కొందరికి నిధులు రాకపోవడంతో ఎవరికి చెప్పాలో తెలియకుండా లబోదిబో మంటున్నారు.

పుంగనూరులో బోర్డు తిప్పేసిన ఎలీలిల్లీ

పుంగనూరు,జనవరి 26 ప్రభాతవార్త : పుంగనూరుపట్టణం సహా పరిసర మండలాలలో రెండు నెలలుగా ఫైనాన్స్ డిపాజిట్ స్కీం నిర్వహించిన గుర్‌గావ్‌కు చెందిన లిల్లీఅనే సంస్థరూ.10కోట్ల వరకు నగదు సొమ్ముచేసుకని బోర్డు ఎత్తేసింది. కూలీ నాలీచేసుకునే ప్రజలు, ప్రజాసేవలో వివిధ పదవులలో ఉన్నవారు, ఉద్యోగులు,వ్యాపారులు,సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు వెరసి వేలాది మంది,ఒక్కొక్కరు లక్షల్లో నగదు పోగొట్టుకుని లబోదిబో మంటూ పోలీస్‌స్టేషన్‌కు పరుగులు తీశారు. వివరాలిలా ఉన్నాయి. పుంగనూరు కొత్తఇండ్లు వద్ద కాలనీలో హర్యానాకు చెందిన ఎలీలిల్లీ అనే కంపెనీ రెండునెలల క్రితం ఫైనాన్స్ చైన్‌లింక్ స్కీం ప్రవేశపెట్టింది.రూ.540చెల్లించి సభ్యులుగా చేరండి.. పది మందిని చేర్చండి..అంతకంత పొందండి అనే నినాదంతో పట్టణంలో చైన్ లింక్ వ్యాపారం నెల పాటు బాగా సాగింది. పదివేలు డబ్బులు జమ చేసిన వారికి పదిరోజుల్లో అంతకంత రావడం మొదలైంది. దీంతో మహిళలు పెద్దఎత్తున వారి నగలు తాకట్టుపెట్టి వేలల్లో డిపాజిట్‌చేయగా పదిహేను రోజులలో అంతకంత జమ అయింది. అంతే, ఈవ్యాపారానికి స్థానికంగా నవ్‌హీరా అనే మహిళ ఏజెంట్‌గా కీలకంగా వ్యవహరించింది. స్థానికంగా పదవిలో ఉన్న మరో మహిళ కూడా ఇందులో చేరారు. పట్టణంలో కొందరు వ్యక్తులు ఏజెంట్లుగా వ్యవహరించడంతో వారిని నమ్మిన వందలాది మందిలక్షల్లో డబ్బులు జమచేశారు. మంగళం గ్రామా నికి చెందిన ఆవులు మేపి జీవనంచేసేఒక వ్యక్తి రూ.3లక్షలు జమచేశాడంటే, ఈ వ్యాపారాన్ని జనం ఎంతగా గుడ్డిగా నమ్మారో అర్థం చేసుకోవచ్చు. బెంగళూరులో సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు చేసు్తన్న యువకులు కూడా ఈమోసానికి బలయ్యారు. స్థానికంగా రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసుకునే వారిలో చాలా మంది కూడా ఇందులో ఏజెంట్లుగా చేరి జనంను ప్రలోభపెట్టారని తెలుస్తోంది. అయితే,ఇంత పెద్దఎత్తున మోసానికి పాల్పడుతున్న ఈసంస్థ గురించి నిఘా సంస్థలు ఎందుకు వివరాలు సేకరించలేదో అర్థంకావడంలేదు. సాధారణంగా కొత్తవారు కనుపిస్తే, నిలబెట్టి ఆరాలు తీసే అధికారులు ఎందుకు ఈహర్యానా స ంస్థపై ప్రజలను హెచ్చరించలేదో వివరించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. మొత్తానికి ఈసంస్థపై ఫిర్యాదుచేయడానికి సాయంత్రం వరకు కూడా ఎవరూ ముందుకు రాకపోవడంతో పోలీసులు ఎలాంటి ప్రకటన కూడా చేయలేదు. ప్రజాక్షేత్రంలో ఇంతా భారీగా నగదు వ్యాపారం జరిగిన దాఖలాలు ఉన్నప్ప టికీ అధికారులనుంచి ఎటువంటి చర్యలు లేకపోవడం హేయనీయం. భారీగా నగదు పొగొట్టుకున్న ప్రజలు తమకు న్యాయంచేయాలని స్థానిక మహిళా ఏజెంట్‌ను నిలదీయడంతో ఆమె తాను కూడా నష్ట పోయారని వివరించినట్లు తెలుస్తోంది. మొత్తానికి పూట పూట కష్టపడి ప్రజలుదాచుకున్న డబ్బులు హర్యానా మోసగాళ్ళు మూటగట్టుకుని పారిపోయారు.ఈవిషయమై ఎస్పీని కలసి ఫిర్యాదుచేస్తామని ప్రజాసంఘాలు పేర్కొంటున్నాయి.

ఎలీ లిల్లీ యాప్ పనితీరును తెలిపే దృశ్యాలు

ఎలీ లిల్లీ యాప్ పనితీరు : యాప్‌లో ఏదైనా వస్తువును కొనుగోలు చేస్తే వస్తువు నిర్ణీత ధరకంటే 2నుంచి 5రెట్లు ఖాతాలోకి జమ చేస్తారు. ప్రతి రోజూ వస్తువు ఎంత ధర పలుకుతుందని పెట్టుబడిదారులకు ముందుగానే తెలియజేస్తారు.

యాప్‌లో చేరే విధానం : ఎలీ లిల్లీ యాప్‌ను కల్గివున్న తొలి వ్యక్తి మరొక వ్యక్తికి రెఫర్ చేసి షేర్‌చేస్తే మొదటి వ్యక్తికి అప్పటికప్పుడు రూ. 100నుంచి 500ల వరకు జమచేస్తారు. ఆతర్వాతగొలుసు పద్ధతిలో కొనుగోలు చేస్తూ వెళితే వందలు వేలనుంచిలక్షల వరకు ఆర్జించే సౌలభ్యం వుందంటారు. ముఖ్యంగా కంపెనీవారు వస్తువులకు సంబంధించిన ధరలను నిర్ణయించి కాల పరిమితి పెడతారు.

వందలు లక్షలయ్యే తీరు : తొలుత లిల్లీయాప్‌లో చేరే వ్యక్తి రూ. 540లు చెల్లిస్తే ముందుగానే లోడ్ చేయబడ్డ వ్యక్తిగత యాప్‌ఖాతాలోకి రూ. 110లు జమ అవుతుంది.ఆతర్వాత 48రోజుల పాటు రోజుకు రూ. 24లు జమ చేస్తారు. ఒక మొత్తంవచ్చాకదాన్నియాప్‌ఖాతాలోంచి తమ వ్యక్తిగత ఖాతాలోకి జమచేసు కొనే సౌకర్యం కల్పిస్తారు. ఇదే విధంగా రూ. 540లు నుంచి రూ. 2లక్షల వరకు చెల్లించి ఇదే పద్ధతిలో నగదును జమ చేసుకొంటూ వచ్చారు. అయితే గత వారం రోజులుగా లిల్లీయాప్ నుంచి వచ్చే నగదు ఆగిపోయింది. దీంతో వస్తువును కొనుగోలు చేసిన వ్యక్తులు దిక్కుతెలియని స్థితిలోకి వెళ్ళారు.

కోటూరులో యాప్ బీజం : మండలంలోని పెద్దకొండామర్రి పంచాయతీ కోటూరులో ఎలీ లిల్లీ యాప్ బీజం పడింది. గత 6నెలల క్రితం యాప్ ద్వారా సులువుగాలక్షాధికారులుకావచ్చుననిపెట్టుబడులు పెట్టగా తొలుత వారి ఖాతాల్లోకి రెట్టింపు నుంచి 5రెట్ల వరకు నగదుజమ అయ్యింది. గొర్రెదాటు చందంగా చౌడే పల్లి, గోసలకుపల్లి,బత్తలాపురం తదితర ప్రాంతాల వారు అత్యాసకు వెళ్ళి బోల్తా పడ్డారు. చౌడేపల్లి మండలంలో గత 6నెలలుగా లిల్లీయాప్ సంచరిస్తూ పేద, ధనిక వర్గాల ను ఆకర్షించింది. రూ. 50వేల లోపు చెల్లించిన వారికి రూ. లక్షల్లో ఆదాయం రావడం వారు మరొకరికి చెప్పడం వారు సైతం లక్షల్లో యాప్‌ద్వారా వస్తువులు కొనుగోలు చేసారు. ఇంట్లోవున్ననగలు తాకట్టు పెట్టి కొందరు అప్పులు చేసి మరికొందరు యాప్‌లో వస్తువులు కొనుగోలు చేస్తే చివరకు నష్టపోవడం వారి వంతైంది.

రూ. 3కోట్ల మేర మోసం : చౌడేపల్లి మండలంలో ఎలీ లిల్లీని నమ్ముకొని వస్తు వులు కొనుగోలు చేసినవారి సంఖ్య వెయ్యికి పైగా వుండటంతో దాదాపు రూ. 3కోట్ల మేర మోస పోయినట్లు తెలిసింది. ఇందులోవిద్యా,వ్యాపార, రక్షణ రంగా లతో పాటు సామాన్యులున్నారు. కాగా నష్టపోయిన వారెవ్వరూ బయటపడక మదనపడుతున్నారు. చౌడేపల్లి, మదనపల్లి, పుంగనూరు ప్రాంతాల్లో లిల్లీ బాధితులు వేలల్లో వున్నారు.

అత్యాసకు వెళ్ళియాప్‌లను నమ్మద్దు : సిఐ కృష్ణారెడ్డి

యాప్‌లను నమ్మి అత్యాసకు వెళ్ళకూడదని పుంగనూరు రూరల్ సిఐ కృష్ణారెడ్డి అన్నారు. ఈ విషయమై ఆయన్ను వివరణ కోరగా లిల్లీయాప్ గురించి గతంలో తాను ప్రజల దృష్టికి తెచ్చి జాగురూకులు కావాలని తెలిపానని, అయితే మోసపోవడం వారి వంతైందన్నారు. నిత్యం సైబర్ నేరాలపై తాము వీధి నుంచి గ్రామస్థాయి వరకు తెలుపుతున్నా ప్రజల్లో మార్పు రాలేదనీ, ఇకపై అయినా యాప్‌ల ద్వారా సంపాదించే సులువైన మార్గాలకు స్వస్థి చెప్పాలన్నారు.

షార్‌లో ఘనంగా 75వ గణతంత్ర వేడుకలు

శ్రీహరికోట (తడ), జనవరి 26 ప్రభాతవార్త : శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ అంతరిక్ష కేంద్రంలో

శ్రీహరికోటలో సిఐఎస్ఎఫ్ దళాల వందనం స్వీకరిస్తున్న షార్ డైరెక్టర్, వివిధ దృశ్యాలు

శుక్రవారం 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్పేస్‌సెంట్రల్ స్కూలు ఆవరణలో షార్ డైరెక్టర్ ఆర్కు గం రాజరాజన్ జాతీయ జెండాను ఎగురవేసి సిఐఎస్ఎఫ్ దళాల గౌరవ వందనం స్వీక రించారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాల పిల్లలను, షార్ ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడారు. శ్రీహరికోటలో గత ఏడాది ఎన్నో విభిన్న విజయవంతమైన రాకెట్లను ప్రయోగించామని, రెండు ఎల్‌విఎం-3లు, ఒక జిఎస్ఎల్‌వి, మూడు పిఎస్ఎల్‌వి, ఒక ఎస్ఎస్ఎల్ విరాకెట్లతో పాటు ఒక టెస్ట్ వెహికల్‌ను ఇక్కడి నుంచి ప్రయోగించగలి గామన్నారు. ఫిబ్రవరిలో ఒక జిఎస్ఎల్‌వి ప్రయోగంతో పాటు అనంతరం ప్రతినెలా ఒక్కో రాకెట్‌ను ఇక్కడి నుంచి ప్రయోగించే అవకాశం ఉన్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా సిఐఎస్ ఎఫ్ దళాల కవాతు ఆకట్టుకుంది. డాగ్ షో, సైలెంట్ డ్రిల్ ద్వారా సిఐఎస్ఎఫ్ పర్‌ఫార్మెన్స్ ఆకట్టుకుంది. దీనికితోడు బిహు డాన్స్‌నుఉత్తరాది వేషభాషలతో నిర్వహించారు. చివరిగా అటు సిఐఎస్ఎఫ్, ఇటు షార్ ఉద్యోగులు టగాఫ్ వార్‌లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో షార్ కంట్రోలర్ శ్రీనివాసులురెడ్డి,ఎంఎస్ఎ గ్రూప్ డైరెక్టర్ గోపీకృష్ణ, సిఐఎస్ఎఫ్ డిప్యూటీ కమాండెంట్ నితీష్‌కుమార్‌గౌడ్,స్పేస్ సెంట్రల్‌స్కూల్ ప్రిన్సిపాల్ సౌందర్యరాజన్ తదిత రులు పాల్గొన్నారు. షార్‌లోని వివిధ పాఠశాలల్లోను శాస్త్రవేత్తలు రిపబ్లిక్ డే వేడుకల్లో పాల్గొన్నారు. కెజి స్కూలులో గోపీకృష్ణ, షార్ ఉద్యోగులు నివాసం ఉండే కాలనీలైన పులికాట్ నగర్‌లో అసోసియేట్ డైరెక్టర్ ఎ.సయ్యద్ హమీద్, స్వర్ణముచ నగర్‌లో డిప్యూటీ డైరెక్టర్ (ఆర్‌ఓ) జి.గ్రహందొరై, కీపాకంలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ఎంఎస్ఎ డిప్యూటి డైరెక్టర్ ఆర్.సెంథిల్‌కుమార్, శబరి కాలనీలో ఎస్ఎంపిసి డిప్యూటి డైరెక్టర్ జి.రమేష్‌బాబులు పాల్గొని జాతీయ జెండా ఎగురవేశారు.

భక్తుల సేవలో పునరంకితం కావాలి

-టిటిడి ఈఓ ధర్మారెడ్డి

తిరుమల.జనవరి 26 ప్రభాతవార్త ప్రతినిధి: ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనానికి తిరుమలకు విచ్చేస్తున్న భక్తులసేవకు టిటిడి ఉద్యోగులతో బాటు నిఘా,భద్రత సిబ్బంది,పోలీసులు అంకిత భావంతో పనిచేసి పునరంకితం కావాలని టిటిడి ఈఓ ఏవి ధర్మారెడ్డి పిలుపు నిచ్చారు. గణతంత్రదినోత్సవ వేడుకలు శుక్రవారం గోకులం విశ్రాంతి గృహంలో జరిగాయి. ఈ సందర్భంగా జాతీయజండాను ఈఓ ధర్మారెడ్డి ఆవిష్కరించారు. విద్యార్థులకు, ఉద్యోగులకు స్వీట్లు పంచిపెట్టారు.

శ్రీకృష్ణదేవరాయల విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ

శ్రీకాళహస్తి అభివృద్ధిలో ఆయన సేవలు అనిర్వచనీయం

శ్రీకాళహస్తి,జనవరి 26 ప్రభాతవార్త : శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రానికి రాయలసీమను రతనాల సీమగా పరిపాలించిన శ్రీకృష్ణదేవరాయలకు విడదీయరాని అనుబంధం ఉందని శాసనసభ్యుడు బియ్యపు మధు సూధనరెడ్డి అన్నారు. శుక్రవారం రాయల వారి గోపురం ఎదురుగా ఆయన కాంస్యవిగ్రహం ఏర్పాటుకు భూమి పూజ కార్యక్రమాలను శ్రీకాళహస్తీ శ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు ఏర్పాటు చేసారు. ముఖ్యఅతిథిగా శాసనసభ్యుడు మధుసూధనరెడ్డి హాజరయ్యారు.580 కిలోల కాంస్యవిగ్రహాన్ని ప్రతిష్టించుటకు భూమి పూజ జరిపారు. వేదపండితులు వేద మంత్రాలను పఠిస్తుండగా శాస్త్రోక్తంగా భూమి పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంఎల్ఏ బియ్యపు మధు సూధనరెడ్డి మాట్లాడుతూ శ్రీకృష్ణదేవ రాయల పరిపాలనా దక్షుడని, ప్రజల మన్ననలను అందుకు న్నారని వివరించారు. రాయల వారు తెలుగువారి ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పారని, రాజ్యాది నేతగా, రాజుగా శ్రీకాళహస్తిని అభివృద్ధి పరచడానికి అలాగే రైతుల సంక్షేమానికి శ్రీకాళహస్తి పరిస రాల్లో సుమారు 80 చెరువులను తవ్వించిఈ రోజు సుఖసంతోషాలతో ఉన్నార న్నారు. మంచి పనులు చేసేవారిని కొన్నిరాజకీయ పార్టీలు పని గట్టుకొని విమర్శి స్తుంటారని వంగవీటి రంగావిగ్రహాన్ని ఏర్పాటు చేసి ఎన్నో విమర్శలు ఎదుర్కొన్నానని నేడు శ్రీకృష్ణదేవరాయల విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నానని మరి ఎన్ని విమర్శలు ఎదుర్కొవాలో అని ఎంఎల్ఏ ఆదేదన వ్యక్తం చేసారు.ఎన్ని విమర్శలు వచ్చినా ఎన్నో ఆరోపణలు చేసినా నియోజకవర్గంలో ఆహ్లాదకర వాతావరణం కల్పించుటే లక్ష్యంగాపని చేస్తానని ఎంఎల్ఏ అన్నారు.ఈ కార్యక్రమాల్లో ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, ధర్మకర్తల మండలి సభ్యులు మున్నారాయల్; బుల్లెట్‌శ్యాం రాయల్,ప్రత్యేక ఆహ్వానితులు చింతామణి పాండు, భాస్కర్ ముదిరాజ్ మార్కెటింగ్ కమిటి ఉపాధ్యక్షుడు కృష్ణమనాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య సమాజ ఆవిష్కరణకు కంకణం

- సస్యశ్యామలం చేయడానికి రూ.2,144 కోట్లతో 3 రిజర్వాయర్లు నిర్మాణం - వ్యవసాయంను పండుగ చేసి పాల జిల్లాగా తీర్చిదిద్దడానికి చర్యలు - మహాయజ్ఞంలా నవరత్నాలు అమలు - ఇళ్ళు లేని నిరుపేదలందరికీ పక్కా ఇంటి నిర్మాణం - గణతంత్ర దినోత్సవ వేడుకల్లో కలెక్టర్ సగిలి షన్మోహన్

గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతున్న కలెక్టర్

చిత్తూరు, జనవరి 26 ప్రభాతవార్త:జిల్లాలో సాగు,తాగునీటి కొరత శాశ్వతంగా తీర్చడానికి 2,144 కోట్ల రూపా యలతో పడమటి మండలాల్లో మూడు రిజర్వాయర్లు నిర్మిస్తున్నామని, అలాగే ఆరోగ్య సమాజం ఆవిష్కరించడానికి ముందడుగు వేస్తున్నామని కలెక్టర్ సగిలి షన్మోహన అన్నారు. పోలీసుపెరేడ్ మైదానంలో శుక్రవారం జరిగిన 75వ గణ తంత్ర దినోత్సవ వేడుకల్లో కలెక్టర్ జాతీయ పతాకం ఎగుర వేశారు. ఈ సందర్భ ంగా కలెక్టర్ పోలీసుల నుండి వందనం స్వీకరించి జిల్లా ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. అంతకు ముందు గణతంత్ర దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగావిచ్చేసినకలెక్టర్ సగిలిషన్మోహన్‌కు ఎస్పీ రిశాంత్‌రెడ్డి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమం లో ఎంపీ రెడ్డప్ప, జడ్పీ ఛైర్మన్ గోవిందప్ప శ్రీని వాసులు, జిల్లా ప్రధానన్యాయమూర్తిభీమారావు,ఎస్పీరిశాంత్‌రెడ్డి, జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివా సులు, డిఎఫ్ఓ చైతన్యకుమార్‌రెడ్డి, మేయర్ అముద, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కరుణకుమార్, డిఆర్ఓఎన్.రాజశేఖర్, జడ్పీ వైస్ ఛైర్మన్ రమ్య, జడ్పీ సిఇఓ ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. పోలీసు వందనం స్వీకరించిన అనంతరం కలెక్టర్ సగిలి షన్మోహన్ జిల్లా ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ....

- కరవులో అల్లాడుతున్న రాయలసీమ జిల్లాలను సస్యశ్యామలం చేయడానికి ఆర్డీఎంపి (రాయలసీమ డ్రాప్ట్ మిటిగేషన్ ప్రొగ్రాం) కింద జిఎన్ఎస్ఎస్, హెచ్ఎన్ ఎస్ఎస్ అనుసంధాన కాలువ ద్వారా గండికోట ప్రాజెక్టు నుండి కృష్ణానది నీటిని చిత్తూరు జిల్లాలోని పడమటి మండలాలకు అందించడానికి 3 బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ల నిర్మాణానికి 2,144 కోట్ల రూపాయలతో పరిపాలన అనుమతులు మంజూరు కాగా పనులు జరుగుతున్నాయి.
- ఆరోగ్య సమాజ ఆవిష్కరణకు 2023 సెప్టెంబర్ 30 నుండి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంను ప్రారంభించి ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంను అనుసంధానం చేసి 32 మండాల్లో 44 సంచార వాహనాల ద్వారా 56 పిహెచ్‌సిల్లో వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్‌లు, 14 అర్బన్ ఆరోగ్య కేంద్రాల్లో 495 హెల్త్ క్యాంపులు నిర్వహించి 1.79 లక్షల మందికి ఒక్క పైసా ఖర్చు లేకుండా వైద్య చికిత్సలు అందించాం.
- రూసా పథకంతో కుప్పంద్రావిడయూనివర్సిటీలో రూ.14 కోట్లు, కార్వేటి నగరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రూ.1.40 కోట్లతో అదనపు తరగతి గదులు నిర్మిస్తున్నాం. బిఎన్ఆర్ పేట ప్రభుత్వ ఐటిఐలో రూ.4.45 కోట్లు, చిత్తూరు ప్రభుత్వ ఐటిఐల్లో రూ.70 లక్షలఎంపి ల్యాడ్స్ కింద స్కిల్ డెవలప్‌మెంట్ సెంట ర్లు ఏర్పాటు చేస్తున్నాం. చిత్తూరులో రూ.1 కోటితో బ్లడ్ బ్యాంకు, రూ.90 లక్షలతో బిసీ భవన నిర్మాణం పూర్తి చేస్తున్నాం.
- జిల్లాను పాల జిల్లాగా తీర్చిదిద్దడానికి ప్రణాళికలు సిద్ధం చేశాం. ప్రస్తుతం రోజుకు జిల్లాలో 18 లక్షల లీటర్ల పాల ఉత్పత్తి జరుగుతుంది. ఎపి పాడి పరిశ్రమ అభివృద్ధి సమాఖ్య, అమూల్‌సంస్థ మధ్య చేసుకొన్న ఒప్పందం మేరకు జిల్లాలోని 496 రైతు భరోసా కేంద్రాల ద్వారా గ్రామీణ మహిళా పాల ఉత్పత్తి దారుల సహ కార సంఘాలు ఏర్పాటు చేసి పాలకు గిట్టుబాటు ధర కల్పించడానికి ప్రణాళికలు సిద్ధం చేసి పాల సేకరణకు చర్యలు ప్రారంభించాం.
- మరోవైపు సహకారరంగంలో పాల డెయిరీని బలోపేతం చేయడంలో భాగంగా అమూల్ సంస్థతో రాష్ట్ర ప్రభుత్వం కలిసి జగనన్న పాల వెల్లువ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. జగనన్న పాల వెల్లువ పాడి రైతులకు సహకార బ్యాంకు ద్వారా జనవరి 2024 నాటికి రూ.4.28 కోట్ల రుణాలు మంజూరు చేశాం. ఆవు పాలు లీటరుకు రూ.40 నుండి రూ.45, గేదె పాలు లీటరుకు రూ.60 నుండి రూ.90 వరకు అందిస్తున్నాం.।
- జిల్లాలో మహిళా సాధికారతే లక్ష్యంగా ఈ ఆర్థిక సంవత్సరంలో 15,060 ఎస్‌హెచ్‌జిలకు రూ. 1,429 కోట్లు బ్యాంంకు లింకేజీ, స్త్రీ నిధి కింద ఇప్పటి వరకు 27,539 మంది సభ్యులకు రూ.183 కోట్ల రుణాలు పంపిణీ చేశాం. వైఎస్ఆర్ పెన్షన్ కానుక కింద గతంలో రూ.2,750 పంపిణీ చేస్తే ఈ జనవరి నుండి ప్రతి లబ్దిదారులకు రూ.3 వేల పెన్షన్ చెల్లిస్తున్నాం.
- రాష్ట్రంలో ఇళ్ళు లేని నిరుపేదలు ఎవ్వరు వుండకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం చేపట్టిన నవరత్నాలు-పేదలందరికీ ఇళ్ళు కార్యక్రమం మొదటి దశలో 73వేల గృహాలకు సంబంధించి ఒకొక్క ఇంటికి రూ.1.80 లక్షలు మంజూరు చేశాం.
- వ్యవసాయ యాంత్రీకరణలో భాగంగా 237 రైతు భరోసా కేంద్రాల్లో కమ్యూనిటీ హైరింగ్ సెంటర్లు ఇప్పటి వరకు రూ.4 కోట్ల సిహెచ్‌సి గ్రూపులకు ఇవ్వడం జరిగింది. మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టు ద్వారా ఈ ఆర్థిక సంవత్సరం ఇప్పటి వరకు రూ.40 కోట్ల రాయితీతో 5,112 మంది రైతులకు 4,500 హెక్టార్లలో మైక్రో ఇరిగేషన్ పరికరాలు మంజూరు చేశాం.

వచ్చే నెలాఖరుకు టిటిడి ఉద్యోగులకు ఇళ్ళస్థలాలు

-గణతంత్ర వేడుకల్లో టిటిడి చైర్మన్, ఈఓ

తిరుపతి.జనవరి 26ప్రభాతవార్త : టిటిడిలో సుదీర్ఘకాలంగా అంకితభావంతో సేవలందిస్తున్న ఉద్యోగులకు, విశ్రాంత ఉద్యోగులకు ఫిబ్రవరినెలాఖరులోపు ఇళ్ళస్థలాలు పంపిణీ జరుగుతుందని టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, టిటిడి ఈఓ ఏవి ధర్మారెడ్డి తెలిపారు. 75వ గణతంత్రదినోత్సవ వేడుకలుశుక్రవారం ఉదయం తిరుపతిలోని టిటిడి పరిపాలన భవనం పెరేడ్ మైదానంలో జరిగాయి. ఈ కార్యక్రమానికి టిటిడిఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి,ఈఓఏవిధర్మారెడ్డి ముఖ్యఅతిథిగా, అధ్యక్షత వహించారు. నాలుగున్నరేళ్ళలో విస్తృతంగాధార్మిక కార్యక్రమాలు నిర్వహించామని, ఆలయాల నిర్మాణం చేపట్టామని తెలిపారు. విధుల్లో ఉత్తమ సేవలందించిన వివిధ విభా గాలకు చెందిన 39మంది అధికారులు, 264మంది ఉద్యోగులకు, స్విమ్స్‌లో ఇద్దరికి, ఎస్వీబిసిలో 7మంది ఉద్యోగులు జెఈఓ సిసి నిహార్,అదనపు వైద్యాధికారి డాక్టర్ సునీల్‌కుమార్, సుదర్శన్, కపిలతీర్థం ఆలయ సూపరింటె ండెంట్ భూపతి,తిరుమల పద్మావతి అతిదిగృహం సూపరింటెండెంట్లు కుమార స్వామి, బాలసుబ్రమణ్యం, భాస్కర్, టిటిడి డిఈఓ భాస్కర్‌రెడ్డి, సూపరింటె ండెంట్ అశోక్‌కుమార్, ఈఓ పిఎస్ కిరణ్‌కుమార్ ,విజిఓ గిరిధర్‌రావు, ఏవిఎస్ఓ సాయిగిరిధర్,టిటిడి పంచాయతీ విభాగంఓఎస్‌డి జి.మల్లికార్జున, డిప్యూటీసిఎవ్ శ్రీనివాసులు పలువురికి ఐదుగ్రాముల వెండి డాలర్, ప్రశంసాపత్రం అందజేశారు. అంతకుముందు జాతీయజెండాను ఆవిష్కరించి, భద్రత సిబ్బంది నుండి గౌరవవందనం స్వీకరించారు.

ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

సదుంలో: మండల పరిధిలోగణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. పోలీసుస్టేషన్‌లో ఎస్సై మారుతి,తహశీల్దారుకార్యాలయంలో తహశీల్దారు చంద్రశే ఖర్, మండలపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ఎల్లప్ప, మహాత్మా తజ్యోతి బాపూలే గురుకుల పాఠశాలలో జడ్పీ మాజీ ఉపాధ్యక్షుడు పెద్దిరెడ్డి, ప్రభుత్వ వైద్యశాలలో కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి, ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యా యుడు సుబ్రమణ్యం, జోగివారిపల్లె, నడిగడ్డలలో సర్పంచులు అనితాకుమారి, నారాయణరెడ్డిలుజండాలు ఎగుర వేశారు. కార్యక్ర మాల్లోజీడ్పీటీసీ సోమశేఖరరెడ్డి, ఎంపీడీఓవరప్రసాద్, కళాశాలప్రిన్సిపాల్‌శ్రీనివాసులురెడ్డి, ఎంఈఓలు శ్రీరాము లు,దామోదర, మండల ఉపాధ్యక్షులు అమరావతిపుట్రాజు,వైకాపా నాయకులు రమేష్‌రెడ్డి, శివానందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తవణంపల్లెలో ...

తవణంపల్లె : గణతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం మండలంలో ఘనం గా నిర్వహించారు. ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ అబ్దుల్ కలాం అజాద్, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ గుణశేఖర్‌రెడ్డి, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై సుధాకర్‌రెడ్డి, ఎంఈఓ కార్యాలయంలో ఎంఈఓ హేమలత, పీహెచ్‌సీలో వైద్యాధికారిప్రియాంక,శ్రీవినాయకవిద్యామందిర్‌లో కరస్పాండెంట్ ఆర్.గణపతి నాయుడు, అపోలో ఆస్పత్రిలో ఏఓ చంద్రశేఖర్‌రెడ్డిలు ముువ్వన్నెల జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈకార్యక్రమ ంలో జడ్పీటీసీ భారతి మధుకుమార్, మండల వైకాపా కన్వీనర్ సిద్దంపల్లె హరిరెడ్డి, నాయకులు సరకల్లు హరిరెడ్డి, తడకర మధుకుమార్,గాంధీబాబు, రమణారెడ్డి, అరగొండ కిషోర్‌కుమా ర్‌రెడ్డి,స్వరూప్‌రెడ్డిలతో పాటు వివిధ శాఖల అధికారులు, గ్రామ సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

కాణిపాకంలో దేవస్థానంలో... కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి దేవస్థానంలో శుక్రవారం గణ తంత్ర దినోత్సవ వేడుకలనుఘనంగానిర్వహించారు. ఆలయ ఛైర్మ న్ ఎ.మోహ న్‌రెడ్డి, ఈఓ వెంకటేశులు దేవస్థానం కార్యాల యంపై జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈకార్యక్రమం లో ఏఈఓలు విద్యాసాగర్‌రెడ్డి, రవీంద్రబాబు, ఎస్వీ. కృష్ణారెడ్డి,సూపరెండెంట్‌లు కోదండపాణి, వాసు, పాలక ్మం దలి సభ్యులు కాంతమ్మ, జయశ్రీటెంపుల్ ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

ఐరాలలో... ఐరాల: గణతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం మండలంలో ఘనంగా నిర్వహించారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీఓ నాగరాజు, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్‌సుశీల, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై వెంకటేశ్వర్లు ముువ్వ న్నెల జాతీయ జెండాను ఆవిష్కరించారు. అలాగే మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రయివేటు విద్యాసంస్థలు, ఫ్యాక్టరీలు, ఆస్పత్రులలో కూడా జాతీయ జెండాను ఆవిష్కరించి మిఠాయిలు పంచిపెట్టారు.

పుంగనూరులో.... పుంగనూరు:మండలంలోగణతంత్రదినోత్స వాన్నిఘనంగాజరుపుకున్నారు.మున్సిపల్ కార్యాలయంవద్ద కమీషనర్ నర్సింహప్రసాద్ పతాకావిష్కరణ చేశారు. రాష్ట్రజానపదకళలఅకాడమీ ఛైర్మన్ కొండవీటిముఖ్యఅతిథిగా పాల్గొని పారిశుద్ధ్య విభాగసిబ్బందినిసత్కరించారు. ఛైర్మన్‌అలీంబాషా,కౌన్సిలర్లు, కార్యాలయ సిబ్బం ది పాల్గొన్నారు.

కుప్పంలో... కుప్పం : గణతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం కుప్పంలో ఘన ంగా నిర్వహించారు. ద్రవిడ వర్సిటీలో విసి ఆచార్య మధుజ్యోతి పతాకావిష్కరణ చేశారు. కార్యక్రమాల్లో రెక్టార్ ఆచార్య అనురాధ, రిజిస్ట్రార్ ఆచార్య వేణు గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు. కుప్పంకోర్టులో అదనపు జడ్జి భారతి పతాకావిష్కరణ చేశారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు విశ్వనాథరెడ్డి, కార్య దర్శి హరికృష్ణ, న్యాయవాదులు శ్రీకాంత్, నాగరాజు, చంద్రశేఖర్, నటరాజన్, సిద్ధవటంనాగరాజు, శ్రీకాంత్‌సు రేష్, అనిల్‌కుమార్,వాసు,గుణశేఖర్ పాల్గొ న్నారు. కుప్పం వైకాపాకార్యాలయం, మండల పరిషత్, మున్సిపల్ కార్యాల యాల వద్ద ఎమ్మెల్సీ భరత్, మున్సిపల్ ఛైర్మన్ డా॥ సుధీర్ పతాకావిష్కరణ చేశారు. పిఇఎస్ వైద్య కళాశాలలో డీన్, ప్రిన్సిపాల్ డా॥ హెచ్‌ఆర్ కృష్ణారావు పతాకావిష్కరణ చేశారు.మెడికల్ సూపరింటిండెంట్ డా॥ సుబ్రమణ్య, సిబ్బంది పాల్గొన్నారు.కుప్పంఇంజనీరిం ్‌కాలేజ్‌లో బిసిఎన్ గ్రూప్స్ ఛైర్మన్ బిసి నాగరాజ్ పతాకావిష్కరణ చేశారు. సెబ్ కార్యాలయం వద్ద సెబ్ సిఐ సృజన్‌బాబు, అర్బన్ పిఎస్ వద్ద సి.ఐ.శ్రీధర్ పతాకావిష్కరణ చేశారు. పలు ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, స్కూళ్లలో సైతం పతాకావిష్కరణ నిర్వహించారు.

బంగారుపాళెంలో...

బంగారుపాళ్యం: గణతంత్ర దినోత్సవాన్ని మండలపరిధిలో ఘనంగా నిర్వ హించారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో జాతీయ జెండాను ఎగురవేశారు. ఎంపిడిఓ కార్యాలయంలో ఇన్‌ఛార్జీ ఎంపిడిఓ హరిప్రసాద్‌రెడ్డి జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి అమరావతమ్మ, జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ రామచంద్రారెడ్డి, పూతలపట్టు వైకాపా ఇన్‌ఛార్జీ డాక్టర్ సునీల్‌కుమార్‌పాల్గొన్నారు.

ప్రభాతవార్త న్యూస్ నెట్‌వర్క్

చిత్తూరు: జిల్లా వ్యాప్తంగా 75వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకుని శుక్ర వారం జాతీయజెండారె పరెపలాడింది. ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థ ల్లో జాతీయ జెండా ఎగురవేశారు. కలెక్టర్ బంగ్లాలో కలెక్టర్ సగిలి షన్మోహన్, తన సతీమణితోకలిసిజాతీయపతాకం ఎగురవేశారు. జాయింట్ కలెక్టర్ పి.శ్రీని వాసులు కలెక్టరేట్‌లో జాతీయ జెండా ఎగురవేశారు. ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీఓ చిన్నయ్య,జిల్లావిద్యాశాఖఅధికారి కార్యాలయంలో డిఇఓ విజ యేంద్రరావు, డిఎంహెచ్‌ఓ కార్యాలయంలో డిఎంహెచ్‌ఓ డాక్టర్ ప్రభావతిదేవి, డిప్యుటీ రవాణా కమిషనర్ కార్యాలయంలో డిటిసి నిరంజన్‌రెడ్డి, ఆర్‌అండ్‌బి ఎస్ఇ కార్యాలయంలో ఇఇ స్టాన్లీలు జాతీయ జెండాలను ఎగురవేశారు. అలాగే పివికెఎన్, సావిత్రమ్మ డిగ్రీకళాశాలు,పిసిఆర్,బిఎస్ కన్నన్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, విజయం విద్యా సంస్థలు, విజ్ఞానదీప్తి పాఠశాల్లో జాతీయ జెండా రెపరెపలాడింది.

పాలసముద్రంలో...

మండలంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగా యి. ఎంపిడిఓ కార్యాలయంలోఎంపిడిఓ రామనాథరెడ్డి, తహసిల్దారు కార్యాలయంలో తహసి ల్దారుబాబులు జెండాను ఎగురవేశారు.ఈ కార్యక్రమం లో ఎఒ విద్యావతి, టిఎలు పరదేశి, రంగనాథ్, జెఇ అనూష, టైపిస్టు పద్మనాభం, జెఎ రూప్‌సాగర్,ఫీల్డ్ అసిస్టెంట్లు,కార్యాలయసిబ్బందిపాల్గొన్నారు.

శ్రీరంగరాజపురంలో... మండలంలో గణతంత్రదినోత్స వాన్నిశుక్రవారం ఘనంగా నిర్వహించు కున్నారు. తహసిల్దారు కార్యాలయంలో తహసిల్దారు బెన్నురాజ్, ఎంపిడిఓ కార్యాలయంలోఎంపిడిఓకృష్ణయ్య, పోలీస్‌స్టేషన్ లోఎస్ఐ షేక్షావలీ, ఎంఆర్‌సిలో ఎంఇఓ అరుణాచలరెడ్డి, వెలుగుకార్యాలయం వద్ద ఎంపిపి జనార్ధన్‌లు జాతీయ జెండాను ఎగురవేశారు. తహసిల్దారు కార్యాలయంలో ఉత్తమ కంప్యూటర్ అపరేటర్‌గా ఎంపికైన అజిత్‌కుమార్‌ను తహసిల్దారు బెన్నురాజ్, ఎంపిడిఓ కృష్ణయ్య, ఎస్ఐ షెక్షావలీలు అభినందించారు. ఈ కార్యక్రమాల్లో డిప్యుటీ తహసిల్దారు, సిబ్బంది పాల్గొన్నారు.

గుడిపాలలో.. మండల పరిధిలో శుక్రవారం గణతంత్రదినోత్స వ వేడుకలు ఘనంగా నిర్వ హించారు. ఎంపిడిఓ కార్యాలయఆవరణలో ఎంపిపి ప్రసాద్‌రెడ్డి, ఎంపిడిఓ రాజశేఖర్‌రెడ్డిలు, తహసిల్దారు కార్యాలయంలో తహసిల్దారు బాబు రాజేంద్ర ప్రసాద్,ఎన్‌ఆర్‌పేట పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ రామ్మోహన్, ఎంఇఓ కార్యాలయంలోఎంఇఓరామనాయక్, సింగిల్‌విండో కార్యాలయంలో ఛైర్మన్ శ్రీధర్‌రెడ్డి, జడ్పీ ఉన్నతపాఠశాలలోహెడ్మాస్టర్ ప్రసాద్,సిఎన్‌ఆర్ కళాశాలలో కరెస్పాండెంట్ లోకేష్, పిహెచ్‌సిలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సంధ్యలు జాతీయ జెండాలను ఎగురవేశారు.

చౌడేపల్లిలో గణతంత్ర దినోత్సవంసందర్భంగా స్థానిక పరిపాలనా భవనంఎదుట జాతీ

యజెండానుఆవిష్కరిం చారు.ఎంపిపి గాజుల రామ్మూర్తి, తహశీల్దార్ మాధవరా జు పాల్గొన్నారు. బోయకొండలో ఛైర్మన్ నాగరాజరెడ్డి, ఈఓ చంద్రమౌళి, ఆరోగ్య కేంద్రంలో హెచ్‌డిసి ఛేర్మన్ కళ్యాణ్‌భరత్, ఐకెపి భవనం వద్ద ఎపిఎం నర్వోత్తమరెడ్డి, వాసవీ-వనితాక్లబ్‌నాగలక్ష్మి ఆధ్వర్యంలోవాసవీ భవనం, ప్రభుత్వ, ప్రైవేటుపాఠ శాలలు, కార్యాలయాల్లో ముువ్వన్నెల జెండా రెపరెపలాడింది. ఎంపిడి ఓ సుధాకర్, ఎంఇఓ కేశవరెడ్డి, ఎంపిటీసీలు తొండా శ్రీరాములు, రూపారేఖ, ఉపాధ్యాయులు విజలా పురం రమేష్, హరినాథ్, దేవదానం, రెవిన్యూ, ఎంపిడిఓ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

రెవిన్యూ కార్యాలయంలో పురస్కారాల పంట స్థానికరెవిన్యూకార్యాలయంలో ఉత్తమసేవలందించిన అధికారులకు పురస్కారాలపంటపండింది. గణతంత్ర దినోత్సవం సందర్భంగా పలమనేరు ఆర్‌డిఓ మనో జ్‌రెడ్డి వారిని సన్మానించారు.తహశీల్దార్ మాధవరా జు,డిటిమాధవి,ఆర్‌ఐసుధాకర్‌నాయక్, కాటిపేరివి ఆర్వోవేణుగోపాల్,కంప్యూటర్‌ఆపరేటర్(ఎన్నికలు)మురళి,చౌడేపల్లి విఆర్‌ఏ సావిత్రి, గడ్డంవారి పల్లి విఆర్‌ఏ రెడ్డిరత్నాలు ఉత్తమ పురస్కారలం దుకొన్న వారిలో వున్నారు.

వనితీరుకు ప్రశంసలు వృత్తిలో ప్రతిభనుకనబరచినగణేష్‌కు ప్రశంసా పత్రంతో సన్మా నించారు. స్థానిక 108వాహనంలోజి.గణేష్‌ఇఎంటిఅందించిన వైద్యసేవలకు చిత్తూరు డిఎంహెచ్‌ఓ ప్రభావతి చేతులమీదుగా ప్రశంసాపత్రాన్నందుకొన్నారు.

చిత్తూరు రూరల్‌లో... చిత్తూరురూరల్: చిత్తూరుపట్టణంలో పలుప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల లో శుక్రవారం గణతంత్రదినోత్స వ వేడుకలను ఘనంగానిర్వహించారు. రాష్ట్ర పభుత్వ డ్రైవర్ల సంఘఉమ్మడి జిల్లా సంఘభవనంలో జాతీయజెండాను జిల్లా అధ్యక్షుడు పన్నీర్‌సెల్వం ఎగురవేసారు. కార్యక్రమం లోసభ్యులు రోషన్‌భాషా, షణ్ముగం,ప్రకాష్,సురేష్,అన్నామలై,తులసిగిరి,శ్రీనివాసులు,బాలాజీ, ధనంజ యబోయడు తదితరులు పాల్గొన్నారు. జిల్లా బాలభవన్ కేంద్రంలో గడివైఇవో చంద్రశేఖర్ జాతీయ జెండాను ఎగురవేసారు.పర్యవేక్షకులు రామచంద్రారెడ్డి,పాల్గొన్నారు.

బిజెపి కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు జగదీశ్వరనాయుడు, రాష్ట్ర కార్యవర్గసభ్యులు వెంకటేశ్వరి చౌదరి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో భాజపా నేతలు అట్లూరిశ్రీనివాసులు, డాక్టర్‌బా బు, కె.సి.బాబు,రవికుమార్,గురుగణేష్,చిట్టిబాబు,మోహన్‌నాయుడు,కరుణాకరసిద్ధ,షణ్ముగం, రామభద్ర, సురేష్‌బాబు, పూర్ణచంద్ర తదితరులు పాల్గొన్నారు.

చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

కార్యకర్తలకు అండగా వుంటా : గువ్వల

చౌడేపల్లి, జనవరి 26 ప్రభాతవార్త నాయకులు, కార్యకర్తలకు అండగావుంటానని తేదేపా మండలా ధ్యక్షుడు గువ్వల రమేష్‌రెడ్డి(చిట్టి) అన్నారు.శుక్రవారంపందిళ్ళపల్లి పంచాయతీ చుక్కావారిపల్లిలో అనారోగ్యంతో బాధపడుతున్న శివ, మణికలు రూ. 10వేల ఆర్థికసాయం చేసారు. శ్రీధర్‌రాజు(గిరి), ఆదినారాయణ, జగదీష్, ముువిచంద్ర తదితరులు పాల్గొన్నారు.

'పన్నీర్'కు ఉత్తమ డ్రైవింగ్ పురస్కారం

చిత్తూరురూరల్, జనవరి 26ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ డ్రైవర్ల సంఘ జిల్లా అధ్యక్షుడు, వైద్య ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ కార్యాలయ డ్రైవర్ పన్నీర్ సెల్వం గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఉత్తమడ్రైవింగ్ పురస్కారం అందుకున్నారు.

భగవద్గీత ప్రపంచానికే ఆదర్శ గ్రంథం

సదుం,జనవరి26ప్రభాతవార్త భగవదీ ్త ప్రపంచానికే ఆదర్శ గ్రంథం అని గుంటూరు కోటప్పకొండ చిన్మయమి షన్ ఇన్‌చార్జి స్వామిని నిర్మలానంద అన్నారు. శుక్రవారం సదుం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1983-84వ సంవత్సరపు పదవతరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళనం జరిగింది.ఈసందర్భంగా విద్యార్థులకు భగవద్గీత లో పద్యాలు పాటల పోటీలు నిర్వహించారు. అందులో ఉత్తమ ప్రతిభ కన పరచిన వారికి శుక్రవారం బహుమతులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో భాగంగాహైదరాబాదుప్రొఫెసర్‌జయశంకర్ వ్యవసాయ యూనివర్శిటీ ప్రొఫెసర్ మారెళ్ల రవి ఆధ్వర్యంలో పూర్వ విద్యార్థులు బహుమతులు పంపిణీ చేశారు. అనంతరం ప్రొఫెసర్ రవికి అందరు కలిసి సన్మానం చేశారు. భగవద్గీత పోటీల నిర్వహణకుసహకరించిన తెలుగుపండితులుకు,ప్రధానోపాధ్యాయుడు సుబ్రమ ణ్యంకు సన్మానం జరిపారు.కార్యక్రమంలో ఎంఈఓలు శ్రీరాములు, దామోదర, ఆర్‌ఎస్‌ఎస్ జిల్లాఅధ్య క్షుడు హరిబాబు, పూర్వ విద్యార్థులు సుబ్రమణ్యం, రవి,రమణారెడ్డి,లక్ష్మీనారాయణ, కృష్ణమూర్తి, భారతి,పార్వతి,అనసూయ,రెడ్డెప్ప, జగదీష్, కృష్ణదేవరాయలు,సురేంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

త్వరలో నియోజకవర్గ స్థాయి కబడ్డీపోటీలు

పుంగనూరు,జనవరి 26 ప్రభాతవార్త : త్వరలో నియోజకవర్గ స్థాయిలో కబడ్డీ పోటీలనిర్వహిస్తున్నట్లు జాతీయ వాలీ బాల్ మాజీ ఆటగాడు,విశ్రాంత డిఎస్పీకనుమకుంట సుకుమార్‌బాబు అన్నారు. ఏదూరు లో రెండురోజుల పాటూ జరిగిన కబడ్డీ పోటీల విజేతలకు రూ.45వేల నగదు బహుమతులనుఆయన అందచేశారు.ప్రథమ బహుమతిగా చిన్నమనా యునిపల్లి జట్టు సిఎన్‌పి స్టార్స్ రూ.20వేలు దక్కించుకుంది. జె.కొత్తూరు, తిరుపతి జట్లుకు ద్వితీయ,తృతీయ బహుమతుల కింద రూ.15,రూ.10 వేలు నగదు పంపిణీచేశారు.కార్య క్రమంలో ఆసాదిశ్రీనివాసులు,వాల్మీకి సంఘ నాయకులు గంగరాజు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

దేశభక్తుల త్యాగంతోనే దేశానికి సంపూర్ణస్వేచ్ఛ

పుంగనూరు,జనవరి 26 ప్రభాతవార్త : దేశభక్తుల త్యాగం తో పాటు వారి అజేయమైన కృషితో దేశానికి సంపూర్ణ స్వేచ్ఛ లభించిందని ఎంపిపి భాస్కరరెడ్డి అన్నారు. శుక్రవా రం ఉదయం మండల పరిషత్తు వద్ద జాతీయపతాకాన్ని ఆయన ఎగురవేశారు.ముఖ ్యఅతిథిగా పిఎంకే ఉడా ఛైర్మ్ వెంకటరెడ్డియాదవ్ పాల్గొన్నారు.

అగర మంగళంలో బాబు షూరిటీ భవిత్యత్తు గ్యారంటీ

గంగాధర నెల్లూరు జనవరి 26 ప్రభాత వార్త: అగరమంగళం పంచాయతీలో శుక్రవారం బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంపార్టీఅధ్యక్షుడుస్వామిదాస్‌ఆధ్వర్యంలోనిర్వహించారు.ఈ కార్యక్రమా నికి రాష్ట్ర కార్య వర్గ సభ్యులు భీమనేని చిట్టిబాబు నాయుడు టిడిపి అభ్యర్థి డాక్టర్ థామస్‌లు పాల్గొని స్థానిక నాయకులతో ఇంటింటి ప్రచారాన్ని చేశారు. థామస్‌సమక్షంలోద్వారకాపురానికి చెందినమహేంద్ర యాదవ్‌తన అనుచరులతో పార్టీలోచేరారు.ఈకార్యక్రమంలోనాయకులు మోహన్ రెడ్డి,పురుషోత్తం నాయు డు, మునిరత్నంనాయుడు,దశరథ నాయుడు,కృష్ణమ యాయుడు, దేవసుందరం,శ్రీధర్‌యాదవ్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

అక్రమ మద్యం కేసులో ఇద్దరు అరెస్టు

పలమనేరు,జనవరి 26,ప్రభాతవార్త: అక్రమంగా కర్నాటక మద్యం తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను శుక్రవారం పలమ నేరు పోలీసులు అరెస్టు చేశారు.బంగారుపాళ్యం హరిజనవాడకు చెందిన నవీన్(2' 4),రమేష్(43)శుక్రవారంకర్నాటక నుండి అక్రమంగా ద్విచక్రవాహనంలో మద్యం తరలిస్తుండగా సిఐ చంద్రశేఖర్,ఎస్ఐ సహదేవి నాగమంగళం వద్ద అదుపులోకి తీసుకున్నారు.

గూడూరు డివిజన్

గూడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి నియోజకవర్గాలు

రాంకుమార్ రెడ్డి గెలుపు లక్ష్యంగా అందరూ కృషి చేయాలి

మాజీ మంత్రి నేదురుమల్లి రాజ్యలక్ష్మి

వెంకటగిరి, జనవరి 26, ప్రభాతవార్త

నియోజకవర్గంలో నేదురుమల్లి రాంకుమార్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించేందుకు అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని మాజీ మంత్రి నేదురుమల్లి రాజ్యలక్ష్మి నాయకు లను కోరారు. వెంకటగిరిలోని ఎన్‌జేఆర్ భవనంలో నియోజకవర్గంలోని పలువురు నాయకులు ఆమెను కలిశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి, తనను ఆదరించిన విధంగానే తన బిడ్డ రాంకుమార్ రెడ్డిని కూడా ఆదరించాలని కోరారు. త్వరలో జరగబోయే ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలని సూచించారు. అందరికి అందుబాటులో ఉండి అండగా ఉంటామని తెలిపారు. రాపూర్ మండల జెసిఎస్ ఇంచార్జి దందోలు లక్ష్మినారాయణ రెడ్డి, బొమ్మిరెడ్డి వెంకటరమణారెడ్డి బత్తిన సంజీవరెడ్డి భూపతి, జయరామయ్య తదితరులు ఆమెను కలిశారు.

రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగం అమలు కావడం లేదు

మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ

వెంకటగిరి, జనవరి 26, ప్రభాతవార్త రాష్ట్రంలో అంబేద్కర్ రచించిన రాజ్యాంగం లేదని మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ తెలిపారు.వెంకటగిరి టిడిపి కార్యాలయంలో రిపబ్లిక్ డే సందర్భంగా ఆయన జాతీయ జెండాను ఎగరవేశారు.టిడిపిరాష్ట్రకార్యదర్శిగంగోటినాగేశ్వరరావు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

సాధికారిత బస్సుయాత్రను విజయవంతం చేయాలి

కోట, జనవరి 26 ప్రభాతవార్త కోటలో ఈ నెల 28న జరిగే సామాజిక సాధికారిత బస్సు యాత్రను విజ యవంతం చేయాలని ఎంఎల్‌సి, సమన్వయకర్త మేరిగ మురళీధర్ ,వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డిలు కోరారు. శుక్రవారం వాకాడులో వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వాకాడు సొసైటి చైర్మెన్, కొడవలూరు దామోధర్ రెడ్డి, ఉపసర్పంచ్,రాజశేఖర్ రెడ్డి,నాగుర్ రెడ్డి, సానిక నాయకులు ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి - ముగ్గురికి తీవ్ర గాయాలు

నాయుడుపేట : నాయుడుపేట మండలం అన్నమేడు సమీపంలో శుక్ర వారం ఆటో అదుపుతప్పి బోల్తా కొట్టిన ఘటనలో ఒకరు మృతిచెందగా, ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. వివరాలిలా ఉన్నాయి. నాయుడుపేట పట్టణంలో కూలీ పనులు చేసుకునేందుకు నలుగురు మహిళలు ఆటోలో వస్తుండగా, అన్నమేడు గ్రామ సమీపంలో ఆటోఅదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో పెంచలమ్మ (50) అనే మహిళ మృతిచెందా మరో ముగ్గురికి తీవ్ర గాయాల య్యాయి. గాయపడిన మహిళలను నాయుడుపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నల్లపరెడ్డి రాజేంద్రకుమార్‌రెడ్డికి షర్మిల ఫోన్

కోట, జనవరి 26 ప్రభాతవార్త పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలారెడ్డి నుంచిమాజీమంత్రి నల్లపరెడ్డి శ్రీనివాసు లురెడ్డి రెండవ కుమారుడు నల్లపరెడ్డి రాజేంద్రకుమార్‌రెడ్డికి శుక్రవారం ఫోన్ కాల్ వచ్చింది. కాంగ్రెస్ పార్టీలోకి రావాలని ఆమె ఆహ్వానించారు. ఆ మేరకు తన నిర్ణయాన్నిఆలోచించి చెబుతానని రాజేంద్రకుమార్‌రెడ్డి షర్మిలకు చెప్పినట్లూ ్భతెలిసింది.శనివారంనెల్లూరుజిల్లాకు షర్మిలరానున్నారు. ఆ మేరకు రాజేంద్ర కుమార్‌రెడ్డి కోవూరు నియోజకవర్గంలో తన అనుచరులతో, నల్లపరెడ్డి అభిమా నులతో మాట్లాడి నిర్ణయం ప్రకటిస్తానని చెప్పినట్లు తెలుస్తోంది.

జిందాల్ పవర్ లిమిటెడ్ లో గణతంత్ర దినోత్సవ వేడుకలు

గూడూరు, జనవరి 26, ప్రభాతవార్త

జిందాల్ పవర్ లిమిటెడ్ సింహపురి యూనిట్ సావిత్రి విహార్ ప్రాంగణంలో గణతంత్ర దినోత్సవం వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి కె. శ్రీనివాస్ రావు ప్లాంట్ హెడ్ జిందాల్ పవర్ లిమిటెడ్ సింహపురి జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం సిఎస్‌ఆర్ ఇనిషియేటివ్ కింద, చుట్టుపక్కల గ్రామాల నుండి వికలాంగులకు ట్రై సైకిల్స్ పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో ప్లాంట్ హెడ్ సపోర్ట్ సుల్తాన్ అహ్మద్ మన్సూరి, వైస్ ప్రెసిడెంట్ సరోజ్‌పాధిఆపరేషన్, మెయింటెనెన్స్ హెడ్ దిలీప్ కుమార్ ఫాటక్, హెచ్‌ఆర్ విల్సన్ సై హెడ్, ఎంపిటిసి కోటేశ్వర రావు, గుమ్మలదిబ్బ సర్పంచ్ సుబ్రమణ్యం, లింగవరం సర్పంచ్‌సుబ్రమణ్యం,మన్నెగుంట సర్పంచ్ ఏడు కొండలు, మోమిడి సర్పంచ్ లావణ్య, వరగలి సర్పంచ్ మాధవి తదితరులు పాల్గొన్నారు

ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

జండా ఎగుర వేస్తున్న దృశ్యం

గూడూరు,జనవరి 26, ప్రభాతవార్త : సంక్షేమ పథకాలు అర్హులైన వారందరికీ అందజేశామని అనేక రంగాల్లో రాష్ట్రం అభివృద్ధి సాధించిందని గూడూరు ఆర్డీఓ కిరణ్ కుమార్ వెల్ల డించారు. గూడూరులో జరిగిన గణతంత్ర దినోత్సవవేడు కల్లో ఆయనతో పాటు, ఎమ్మె ల్యే వరప్రసాద్ రావు,డిఎస్పి సూర్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా ఆర్డీఓ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎమ్మెల్యే వరప్రసాద్ రావు మాట్లాడుతూ సమాజంలో అందరూ ఉన్నతంగా జీవించేందుకు అంబేద్కర్ రాజ్యాంగంలో నిర్దేశిక సూత్రా లు పెట్టారని గుర్తుచేశారు. మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర రావు, తహశీల్దార్ లీలారాణి,సిఐలుపాపారావు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. అనంతరం గూడూరు డిఎస్పీ కార్యాలయం, తహశీల్దార్ కార్యాలయం,సబ్ రిజిస్ట్రార్, వ్యవసాయ శాఖ, పంచాయితీ రాజ్, ఆర్డిఓ, అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో జెండా ఎగుర వేసారు.టిడిపి కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ జెండా ఎగురవేశారు. సిపిఎం కార్యాలయంలో సెంట్రల్ శాఖ కార్యదర్శి జోగి శివకుమార్,బివి రమణ య్య, సురేష్ అడపాల ప్రసాద్, టి. వెంకటరామిరెడ్డి, పామంజి మణి, చంద్రయ్య, ఎంబెటి చంద్రయ్య, కోటి, రమేష్ తదితరులు పాల్గొన్నారు. ఎస్‌కేఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో ఎస్‌కెఆర్ ప్రిన్సిపాల్ వెంకటే శ్వర్లుజెండా ఎగురవేశారు. గూడూరు దర్గా ఆవరణంలో షేక్ రియాజ్ అహ్మద్ గణతంత్ర దినోత్సవవేడుకలునిర్వహించారు. ఈ కార్యక్రమంలో మొహి ద్దిన్, ఆన్వర్‌బాష, కాలేషా, అబ్దుల్ రహీం, అప్సర,కరిముల్లా, ఇలియాజ్ అహ్మద్, రెహమాన్, షాన వాజ్, అబ్దుల్ రహీం, తదితరులు పాల్గొన్నారు.

దొరవారిసత్ర

వాడవాడలా గణతంత్రదినోత్సవం

వడమాలపేటలో... గణతంత్ర దినోత్సవవేడుకలను వడమాలపేట మండలంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ సుబ్రహ్మణ్యం, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ భానుమూర్తి జాతీయ పతాకాలను ఎగురవేశారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో జాతీయ పతాకాలను ఎగురవేశారు. విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.

సత్యవేడులో... సత్యవేడు: గణతంత్ర దినోత్సవవేడుకలను సత్యవేడు మండలంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో జాతీయ పతాకాలను ఎగురవేశారు. సత్యవేడు తహసీల్దార్ జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ చేతులమీదుగా ఉత్తమ అవార్డు అందుకున్నారు.

పుత్తూరులో...

పుత్తూరురూరల్: గణతంత్ర దినోత్సవాన్నిపురస్కరించుకుని శుక్రవారం ప్రభు త్వ కార్యాలయాలు, పాఠశాలల వద్ద త్రివర్ణ పతాకం రెపరెపలాడింది. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ మునివేలు సమక్షంలో ఎంపీడీవో ప్రసాద్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు భాస్కర్‌రాజు, ప్రజాప్రతినిధులు, మండల పరిషత్ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలు మిన్నంటాయి.

పరమేశ్వర మంగళంలో...

పరమేశ్వరమంగళంలోని శ్రీచైతన్య పాఠశాల-2లో శుక్రవారం 75వ గణతంత్ర దినోత్సవవేడుకలను ఘనంగాజరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎజిఎం సురేష్, ప్రిన్సిపాల్ కె గోపి, డీన్‌శ్రీహరి వర్మ, అకాడమిక్ కో ఆర్డినేటర్ బాలాజీ, సి బ్యాచ్ ఇంచార్జీ వినోద్‌కుమార్, సౌమ్య, నగేష్, శివ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఫిబ్రవరి 7 నుంచి వీరరాఘవుల స్వామి బ్రహ్మోత్సవాలు

నారాయణవనం, జనవరి 26 ప్రభాతవార్త :

స్థానిక పట్టుశాలీవీధిలో వెలసిన కనకవల్లీ వేదవల్లీ సమేత వీరరాఘవులస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి 7నుంచి 12వతేది వరకు జరుగుతాయని కమిటీసభ్యులుతెలిపారు. 7నగణపతిపూజ, 8నకలశపూజ, కళ్యాణోత్సవం, 9న గరుడసేవ, 10నహనుమంతువాహనం, చక్రస్నానంతోఉత్సవాలు ముగుస్తుంద న్నారు. 11వ తేది పుష్పయాగపూజ జరుతుందన్నారు.

విప్పమానుపట్టెడలో సామూహిక సీమంతాలు

రేణిగుంట, జనవరి 26 ప్రభాతవార్త: మండలపరిధిలోని విప్పమానుపట్టెడలో గణతంత్ర దినోత్సవాన్ని పురస్క రించుకుని సర్పంచ్ లక్ష్మిపతిరెడ్డి ఆధ్వర్యంలో రాయలచెరువు పార్టు కిరణ్ చారిటబుల్ ట్రస్టు ఆర్థిక సహాయంతో వేమావురం సంజీవరెడ్డి మెమోరియల్ వెల్ఫేర్‌సొసైటీగర్భవతులకుసామూహిక సీమంతాలు నిర్వహించారు. అంగన్ వాడీ టీచర్ కోకిల, సర్పంచ్ లక్ష్మిపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అత్యుత్తమ సేవలకు పతకాలు

తిరుపతి, జనవరి 26ప్రభాతవార్త :

తిరుపతి పోలీసుజిల్లా కార్యాలయంలో, శాంతిభద్రతలు, ట్రాఫిక్ విభాగంలో అత్యుత్తమ సేవలందించిన పలువురుకి శుక్రవారం పతకాలు, ప్రశంసాపత్రాలు అందజేశారు. ఏఆర్‌పోలీసు మైదానంలో జరిగిన గణతంత్రదినోత్సవ వేడుకల్లో పోలీసుకార్యాలయంలో డిసిఆర్‌బి సిఐ చంద్రశేఖర్‌పిళ్లై, ట్రాఫిక్ ఏఎస్ఐ రాజారావులకు డిజి కమాండేషన్ డిస్క్‌అవార్డులు, డిసిఆర్‌బి హెడ్‌కానిస్టేబుల్ కోదండకు ప్రశంసాపత్రాలను జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి, జిల్లా ఎస్పి పరమేశ్వరరెడ్డిలు అందజేశారు.

మాజీ సైనికుల సంక్షేమ సంఘంలో గణతంత్ర వేడుకలు

తిరుపతి కార్పొరేషన్, జనవరి 26, ప్రభాతవార్త మాజీ సైనికుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు కె. భాస్కర్ రాజు ఆధ్వర్యంలో పద్మావతి పురంలోకి ఎక్స్ సర్వీస్ మెన్ కార్యాలయం ఆవరణంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా మాజీ సైనికులకుటుంబ సభ్యులకు ఆటలు పోటీలు నిర్వహించారు. ప్రోత్సాహ బహుమతి అందించారు.

వైఎస్.షర్మిల పర్యటనను విజయవంతం చేయండి

కాణిపాకం, జనవరి 26 ప్రభాతవార్త:

ఏపీసీసీ నూతన అధ్యక్షురాలు వైఎస్.షర్మిల ఈనెల 28న తిరుపతి పర్యట నను విజయవంతం చేయాలని ఏపీసీసీ డెలిగేట్ మెంబర్ ఏజీ.పరదేశి కోరారు. చిత్తూరు, తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గాలకు సంభందించి కాంగెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తల సమావేశం ఈనెల 28న తిరుపతిలోని రామ తులసి కళ్యాణ మండపంలో ఉదయం 9.30 గంటలకు జరుగుతుందని తెలిపారు.

బిసి అభ్యర్థిగా పోటీ చేస్తా - కాంగ్రెస్ నేత రామచంద్ర

కుప్పం, జనవరి 26 ప్రభాతవార్త పిసిసిచీఫ్ వైఎస్‌షర్మిల నేతృత్వంలో ఈఏడాది జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో అధికా రంలో వస్తామని కాంగ్రెస్ సీనియర్ నేత రామచంద్ర పేర్కొన్నారు. శుక్రవారం కుప్పంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తాను బిసి కులానికి చెందిన వ్యక్తినని కుప్పానికి తాను లోకల్ అని అదే తెదేపా అధినేత చంద్రబాబునాయుడు, ఎమ్మెల్సీ భరత్‌లు నాక్ లోకల్ అని పేర్కొన్నారు. మరో నేత రంగప్ప గౌడు మాట్లాడుతూ కాంగ్రెస్‌లో సుదీర్ఘకాలంగా పనిచేస్తున్న రామచంద్రకే టికెట్ కేటాయించాలని అధిష్టానాన్ని కోరుతామన్నారు. సమావేశంలోకాంగ్రెస్‌నేతలుకృష్ణమూర్తి, రంగప్పగౌడు, వేణుగోపాల్, మునస్వామి తదితరులు పాల్గొన్నారు.

జగన్‌ను ప్రజలే తరిమికొడతారు - తెదేపా నేతలు

కుప్పం, జనవరి 26 ప్రభాతవార్త

సిఎం జగన్‌ను భరించలేక రాష్ట్రప్రజలే వచ్చే ఎన్నికల్లో తరిమికొట్టడం ఖాయ మని మాజీఎఎంసి ఛైర్మన్‌సత్యేంద్రశేఖర్, మాజీ ఎంపిపి డా॥ వెంకటేష్ పేర్కొ న్నారు. స్థానిక పార్టీకార్యాలయంలో వారు విలేకరుల సమావేశంలో మాట్లా డారు. సిఎం జగన్ అధికారం నుంచి దిగిపోతారనే విషయం అందరికీ తెలుస న్నారు. ఏ వర్గం కూడా ఆయనకు మద్దతు పలికే స్థితిలో లేరన్నారు.

రాజ్యంగకర్తలకు కమీషనర్ నివాళులు

చిత్తూరు, జనవరి 26 ప్రభాతవార్త: దేశ రాజ్యంగాన్ని రచించిన కర్తలకు మున్సిపల్ కమీషనర్ డాక్టర్ జె.అరుణ, మేయర్ అముదలో శుక్రవారం నివాళులర్పించారు. గణతంత్రదినోత్సవ వేడు కలను మున్సిపల్‌కార్పొరేషన్‌కార్యాలయంలోఘనంగా నిర్వహించారు. మేయర్ అముద, కార్పొరేటర్లుఉన్నికృష్ణన్, శశికుమార్, వెంకటరమణ, సీప్యాక్ స్వచ్ఛంధ సంస్థప్రతినిధిరాంబాబు, ఐహెచ్ ఆర్పీసీప్రతినిధి శోభారాణి, హేమంత్‌కు మార్‌లకు కమీషనర్ డాక్టర్ జె.అరుణ ప్రసంశాపత్రాలు అందజేశారు. విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించిన ఎసిపి రామకృష్టుడు, తదితరులకు కమీషనర్ ప్రసంశాపత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంఇ గోమతి, ఎంహెచ్ఓ డాక్టర్ లోకేష్, మేనేజర్ ఉమామహేశ్వర్‌రెడ్డి, సిఎంఎం గోపి, నగరపాలక సంస్థ అధికారులు, ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉత్తమ సేవలకు జడ్పీ సిఇఓ ప్రభాకర్‌రెడ్డికి ప్రసంశాపత్రం

చిత్తూరు, జనవరి 26 ప్రభాతవార్త: విధి నిర్వహణలోఉత్తమసేవలు అందించిన జిల్లాపరిషత్ సిఇఓ ప్రభాకర్‌రెడ్డికి కలెక్టర్ సగలి షన్మోహన్ ప్రసంశాపత్రం అందజేశారు. చిత్తూరు పోలీసు పెరేడ్ మైదానంలో శుక్రవారం 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో కలెక్టర్ సగిలిషన్మోహన్ చేతులమీదుగా జడ్పీ సిఇఓ ప్రభాకర్‌ఎడ్డి ప్రసంశాపత్రంను అందుకొన్నారు.

అబ్బురపరచిన చిన్నారి అమీనా ప్రసంగం

- ఆలరించిన విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు

చిత్తూరు, జనవరి 26 ప్రభాతవార్త: చిత్తూరు పోలీసు పెరేడ్ మైదానంలో శుక్రవారం జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో గాబ్రియల్ పాఠశాలలో 2వ తరగతి చదువుతున్న విద్యార్థిని అమీనా గణతంత్ర దినోత్సవంపై ఇంగ్లీషులో చేసిన ప్రసంగం అందరినీ ఆకట్టుకుంది. అమీనా ప్రసంగం మొత్తం విన్న కలెక్టర్ సగిలి షన్మోహన్ ఆమె దగ్గరకు వెళ్ళి అభినందించి మెమెంటో బహుకరించారు. జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో వివిధ పాఠశాలల నిర్వహించినసాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ కట్టిపడ వేశాయి. పోటీల్లో గెలుపొందిననలుగురు విద్యార్థులకు రూ.2 వేల బహుమతితో పాటు మెమెంటోను కలెక్టర్ అందజేశారు. అలాగే సాంస్కృతి కార్యక్రమాల్లో పాల్గొని నృత్యాలు చేసిన విద్యార్థులకు కలెక్టర్ ప్రసంశాపత్రాలు అందజేశారు.

ఘనంగా గణతంత్ర దినోత్సవం

రామకుప్పం, జనవరి 26 ప్రభాతవార్త రామకుప్పంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కార్యాలయం, పిహెచ్‌సి, ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో జాతీయ పతాకావిష్కరణ చేశారు. మహాత్ముడి చిత్రపటానికి పూజలు చేశారు. కార్యక్రమంలో తహశీల్దార్ మురళి, ఎంపిడిఓ రాధాకృష్ణ, ఎంపిపి సుబ్రమణ్యం, జడ్పీటిసి నితిన్‌రెడ్డి, వివిధ పార్టీల నేతలు పాల్గొన్నారు.

(ప్రభాతవార్త న్యూస్‌నెట్‌వర్క్)

75వ గణతంత్ర గణతంత్రదినోత్సవాన్ని శుక్రవారం వాడవాడలా ఘనంగా జరుపుకున్నారు. జాతీయ జెండాను ఎగురవేసి జాతీయనాయకుల చిత్రపటాలకు పూలమాలలువేసి నివాళులర్పించారు.

తిరుపతిరూరల్ : తిరుపతి ఆర్డీఓ కార్యాలయంలో శుక్రవారం దినోత్సవ వేడు కలను ఘనంగా నిర్వ హించారు. ఆర్డీఓ నిషాంత్‌రెడ్డి మహాత్మగాంధి చిత్రపటా నికి పూలమాలవేసి నివాళులర్పించి, త్రివర్ణపతాకాన్నిఎగురవేశారు. ఈకార్యక్రమంలోఇన్‌చార్జి ఏఓ శివకుమార్, ఆర్డీఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

-తిరుపతి అర్బన్ తహశీల్ధార్ కార్యాలయంలో..

తిరుపతి అర్బన్‌తహశీల్ధార్ కార్యాలయంలో గణతంత్రదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఉపతహశీల్దార్‌అశోక్‌రెడ్డిఆధ్వర్యంలో జాతీయజెండాను ఆవిష్క రించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ జానీభాష, డి.టి. రామచంద్ర, విఆర్వోలు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

- తిరుపతిరూరల్ తహశీల్ధార్ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవవేడుకలను శుక్రవారం తిరుపతి రూరల్ తహశీల్ధార్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఆర్ఐ శివకుమార్ ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని ఎగురవేసారు. అలాగే తిరుపతి సివిల్ సప్లయ్ కార్యాల యంలో ఇన్‌చార్జి ఏఎస్ఓ ఝాన్సీ జాతీయ జెండాను ఆవిష్కరించారు. డి.టి. సురేంద్ర కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఎం.పి.డి.ఓ కార్యాలయంలో తిరుపతిరూరల్‌ఎంపిడిఓ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకల నుఘనంగా నిర్వహించారు. ఎంపిడిఓ కనపర్తి రమేష్‌బాబు, మండలాధ్యక్షరాలు వేములయశోధ, ఎంఎ టిసిసభ్యులుమూలంచంద్రమోహన్‌రెడ్డి, జైకర్, కార్యాలయ ఏఓ పిచ్చిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నారాయణవనంలో.. నారాయణవనం : మండలంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను అధికారులు, ప్రజాప్రతినిధులు ఘనంగా జరుపుకున్నారు. ఎంపిడిఓ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం, జడ్పీ ఫైనాన్స్ కమిటీ మెంబర్ కోనేటి సుమన్‌కుమార్, ఎంపిపి పి.దివాకర్‌రెడ్డిలు పాల్గొన్నారు. అలాగే రెవెన్యూ, విద్యాశాఖకార్యాలయం, విద్యుత్‌శాఖ, వైద్యశాఖ, బాలురహాస్టల్స్, పశువైద్య కేంద్రం, సిద్ధార్థఇంజనీరింగ్ కళాశాల, వేదవ్యాస విద్యానికేతన్, అన్ని ప్రభుత్వ పాఠశాలలు, సచివాలయాల వద్దజాతీయజెండానుఎగురవేశారు. వ ఈ కార్యక్రమ లో ఎంపిడిఓ కృష్ణమూర్తి, సిఐ భాస్కర్‌నాయక్, ఎస్ఐ పరమేష్‌నాయక్, ఎంఇఓప్రభాకర్‌రాజు, డాక్టర్‌దర్శిత్‌రాజ్, డాక్టర్ రాఘసుధా, పశువైద్యాధికారులు డాక్టర్ కుమార్, డాక్టర్ బార్గవి, ఇఓ షణ్ముగం పాల్గొన్నారు.

టాస్క్‌ఫోర్సులో ఘనంగా గణతంత్ర దినోత్సవం

తిరుపతి కార్పొరేషన్ : టాస్క్ ఫోర్సు కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. టాస్క్ ఫోర్సు ఎస్పీ శ్రీనివాస్ జెండా ఆవి ష్కరించారు. తరువాతఆయనఉద్యోగులకు అభినందన పత్రాలు అందజేసారు. డిఎస్పి మురళీధర్ వందన సమర్పణ చేయగా, సిఐ శ్రీనివాస్ వ్యాఖ్యతగా వ్యవహరించారు. డిఎస్పిలు మురళీధర్, చెంచుబాబు, ఆర్ఐసురేష్‌కుమార్ రెడ్డి, సిఐలు శ్రీనివాసులు, సురేష్‌కుమార్ ఇంకా ఆర్ఎస్ఐలు, పరిపాలనా విభాగం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

27వ వార్డు సచివాలయంలో

తిరుపతి కార్పొరేషన్ : పాత నగరపాలక సంస్థ కార్యాలయంలో 27వ డివిజన్ వార్డు సచివాలయం ఆవరణంలో శుక్రవారం ఉదయం తిరుపతి నగర పాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష జాతీయ పతాకావిష్కరణ చేశారు. ఈకార్యక్రమంలోనాయకులుమునిశేఖర్, గజేంద్ర, నాగేశ్వర రావు, గీతా యాదవ్, హేమలత, సచివాలయ సిబ్బంది గోపాలకృష్ణ, పల్లవి, వాసు, రెడ్డి శేఖర్, హరిత, వాణి తదితరులు పాల్గొన్నారు.

నగరిలో... నగరి: నగరి మండలంలో, మున్సిపాలిటీలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అన్నిప్రభుత్వ కార్యాలయాల్లో, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో జాతీయ పతాకాలను ఎగురవేశారు. మున్సిపల్ కార్యాలయంలోకమిషనర్‌వెంకట్రామిరెడ్డి జెండా ఎగురవేశారు. మున్సిపల్ చైర్మన్ నీలమేఘం, తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోప్రిన్సిపాల్ డా.వేణుగోపాల్‌ఆధ్వర్యంలోఘనంగా నిర్వహించారు. ఏక్‌భారత్ శ్రేష్ఠ భారతపాల్గొన్న ఎన్‌సీసీ విద్యార్థులకు ప్రిన్సిపాల్ చేతుల మీదుగా సర్టిఫికెట్లు ప్రదానం చేశారు.

రేణిగుంటలో రేణిగుంట: గణతంత్రదినోత్సవాన్ని రేణిగుంట మండలంలో ఘనంగా జరుపు కున్నారు.

అంతర్జాతీయ విమానాశ్రయంలో ఎయిర్‌పోర్టు డైరెక్టర్ బసవరాజు, డీఎస్పీకార్యాలయంలో డీఎస్పీభవ్యకిషోర్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో విష్ణుచిరంజీవి, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఉదయసంతోష్, ఆర్పీ ఎఫ్ స్టేషన్ వద్ద ఐపీఎఫ్ సందీప్, త్రివర్ణ పథకాలను ఎగురవేశారు. ఈ కార్య క్రమాల్లో ఎంపీపీ హరిప్రసాద్‌రెడ్డి, అర్బన్‌సీఐ సుబ్బారెడ్డి, రూరల్ సీఐ సుబ్బ రాయుడు, సర్పంచ్ నాగేషం, ఆషా స్వచ్ఛంద సేవా సంస్థ జూలియన్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

డిఎంహెచ్ఓ డాక్టర్ శ్రీహరి ఉత్తమ ప్రశంసాపత్రం

తిరుపతి టౌన్, జనవరి 26, ప్రభాతవార్త ఉత్తమ సేవలను అందించినందుకు డిఎంహెచ్ఓ డాక్టర్ శ్రీహరికి గణ తంత్ర దినోత్సవం పురస్కరించుకుని కలెక్టర్ వెంకటరమణారెడ్డి చేతులు మీదుగా అందుకున్నారు. ఉత్తమ ప్రశంసా పత్రం అందుకున్న డిఎంహెచ్ఓ డాక్టర్ శ్రీహరిని పలువురు అభినందించారు.

ఆటల పోటీల విజేతలకు బహుమతి ప్రదానం

తిరుపతి టౌన్, జనవరి 26, ప్రభాతవార్త

గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏఐటియుసి నిర్వహించిన ఆటల పోటీలు దిగ్విజయంగా జరిగాయని, గెలుపొందిన వారికి బహుమతులు ప్రదా నం చేసామని ఏఐటియుసి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చంద్రశేఖర్ రెడ్డి, రాధాకృష్ణ తెలిపారు. రెండు రోజుల పాటు క్రికెట్, కోకో, కబడీ పోటీలు నిర్వహించడంగెలుపొందినవారికి బహుమతులు ప్రదానం చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా ఆఫీస్ బేరర్స్ కేవై రాజా, ఎన్ శివమెడికల్‌కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి మహేంద్ర, మేనేజర్ శంకర్, నాయకులుకిషోర్, సునీల్, మునివేలు, పురుషోత్తం, రూపాదేవి వరలక్ష్మి, సులోచన శివరాం, కవిత కాంతరాజు తదితరులు పాల్గొన్నారు.

మహానీయుల త్యాగఫలమే గణతంత్రం

తిరుపతి, జనవరి 26ప్రభాతవార్త:

ఎందరోమహానీయులు త్యాగఫలమే గణతంత్రదినోత్సవం జరుపుకుంటున్నా మని రాయలసీమ రంగస్థలి కళాసంస్థఛైర్మన్ గుండాల గోపీనాథరెడ్డి తెలిపారు. శుక్రవారం ఉదయం గణతంత్రదినోత్సం సందర్భంగా రాయలసీమ రంగస్థలి కార్యాలయంలో ఛైర్మన్ గుండాల గోపీనాథరెడ్డి ,సభ్యులు దొడ్డారెడ్డి శంకర్‌రెడ్డి, శంకర్, కస్పాపద్మనాభం, రహీం, చంగల్‌రాయలు, వాసు, చంద్రబాబు, తొండమ నాటి సుబ్రమణ్యంరెడ్డి జాతీయ జండా ఆవిష్కరించారు. పిల్లలకు జండాలను పంపిణీ చేశారు.

కస్తూర్బాగాంధీకేంద్రట్రస్ట్‌లో గణతంత్రవేడుకలు

తిరుపతి, జనవరి 26ప్రభాతవార్త:

గణతంత్రదినోత్సవ వేడుకలనుశుక్రవారం ఉదయం గాంధీరోడ్డులోని కస్తూర్బా గాంధీకేంద్రట్రస్ట్ కార్యాలయంలో వేడుకగా జరుపుకున్నారు. ట్రస్ట్ ఛైర్మన్ డాక్టర్ పిసి రాయలు పాల్గొని జెండా ఎగురవేసి, గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. గణతంత్ర దినోత్సవ ప్రత్యేకతను వివరించారు. అనంతరం పేదలకు, ట్రస్ట్ నిర్వాహకులకు, ఉద్యోగులకు పండ్లు, స్వీట్లు పంచిపెట్టారు. పిసి రాయలు సేవా కార్యక్రమాలు వివరించారు. ఈ కార్యక్రమంలో రుద్రరాజు శ్రీదేవి, బండిమధుసూదన్‌రెడ్డి, గాది సుబ్రమణ్యంరెడ్డి, డాక్టర్ రెడ్డప్ప, ఉమాపతి, ప్రజలు పాల్గొన్నారు.

సబ్‌జైల్లో "సత్యంతో నా ప్రయోగాలు" పుస్తకం పంపిణీ

తిరుపతి, జనవరి 26ప్రభాతవార్త:

గణతంత్రదినోత్సవంసందర్భంగా తిరుపతి సిటీ ఛాంబర్ ఆధ్వర్యంలో 1134వ కార్యక్రమంగా శుక్రవారంతిరుపతి సబ్‌జైల్లో మహాత్మాగాంధీ ఆత్మకథ"సత్యంతో నా ప్రయోగాలు"పుస్తకం పంపిణీ జరిగింది. తిరుపతి సిటీ ఛాంబర్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ నేతృత్వంలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఎంఎల్‌సి డాక్టర్ సిపాయిసుబ్ర మణ్యం, తిరుపతి బంగారువర్తక సంఘం అధ్యక్షుడు సత్య నారాయణ ముఖ్యఅతిధులు గాపాల్గొని గణతంత్రదినోత్సవం తీసుకురావడంలో మహానీ యులు త్యాగాన్ని వివరించారు. తిరుపతి సిటీఛాంబర్ కార్యక్రమాలను ముఖ్యఅతిధులు అభినందించారు. అనంతరంఖైదీలకు "సత్యంతో నా ప్రయోగాలు" పుస్తకం, స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో తిరుపతి సబ్‌జైల్ సూపరింటెండెంట్ గురుశేఖర్‌రెడ్డి, తిరుపతిసిటీఛాంబర్ వ్యవస్థాపక అధ్యక్షకార్యదర్శులు అయూబ్‌ఖాన్, షణుగ్మంయాదవ్, ప్రాజెక్టు ఛైర్మన్లు పిసిస్వామి, డాక్టర్ కరుణానిధి, ఆచార్య స్టాన్లీ జయకుమార్ పాల్గొన్నారు.

తిరుపతి డివిజన్

చంద్రన్న కార్మిక చైతన్య బస్సు యాత్రకు తరలిరండి

నగరి, జనవరి 26 ప్రభాతవార్త:

చంద్రన్న కార్మిక చైతన్య బస్సుయాత్ర సన్నాహక ఏర్పాట్లపై శనివారం నగరిలో సమావేశం జరుగుతుందని టీఎన్‌టీయూసీ చిత్తూరు పార్లమెంట్ అధ్య క్షుడు మాధవ నాయుడు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నగరి టీడీపీ ఇన్‌చార్జి గాలిభానుప్రకాష్, టీఎన్‌టీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు గొట్టు ముక్కల రఘురామరాజు పాల్గొంటారని తెలిపారు.

ద స్కూల్ ఆవరణలో గణతంత్ర దినోత్సవం

ఎమ్మెల్యేచే విద్యార్థులకు బంగారు పతకాల బహూకరణ

శ్రీకాళహస్తి, జనవరి 26 ప్రభాతవార్త

శ్రీకాళహస్తిలో శుక్రవారం జరిగిన గణతంత్రదినోత్సవ వేడుకలలో శాసనస భ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి పాల్గొన్నారు. దస్కూల్ ఆవరణలో ఏర్పా టు చేసిన కార్యక్రమాలకు పాఠశాలకరస్పాండెంట్ జనార్ధన్‌రావు పవార్ అధ్య క్షత వహించారు. మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ శాంతారాంజెపవార్ విగ్రహానికి నివాళులర్పించిన తరువాత జాతీయ జెండాను ఎంఎల్ఏ ఎగురవేసి వందన స్వీకారం చేసారు. ఈసందర్భంగా వివిధ అంశాల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రోత్సాహకంగా శ్రీకాళహస్తి కో ఆపరేటివ్ టౌన్‌బ్యాంకు చైర్మెన్ శెట్టిపల్లి సురేష్ బహుమతులను అందించారు. కాగాఒలింపాడ్స్ అందించిన బంగారు పతకా లనుశాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి అందించారు. ఈకార్యక్రమాల్లో ఎంఎల్ఏతో పాటు జనార్ధన్‌రావు పవార్, చైర్మెన్ శెట్టిపల్లి సురేష్ తదితరులు పాల్గొన్నారు. కాగా బిక్షాలగాలిగోపురం వద్ద ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూ రు తారక శ్రీనివాసులుఏర్పాటు చేసినకార్యక్రమాల్లో ముఖ్యఅతిధిగా ఎంంఎల్ఏ బియ్యపు మదుసూద నరెడ్డిహాజరయ్యారు. ఈకార్యక్రమాల్లో గుమ్మడి బాలకృష్ణ, సిరాజ్‌బాషా, మున్నారాయల్, బుల్లెట్ శ్యాం, చింతామణి పాండు, పఠాన్ ఫరీద్‌ఖాన్, ఫజల్, లక్కమనేని కృష్ణ, హేమంత్, కార్తీక్‌లు పాల్గొన్నారు. కాగా వైకాపా కార్యాలయంలో ఉదయం ఎంఎల్ఏ బియ్యపు మధుసూధనరెడ్డిజాతీయ జెండాను ఎగుర వేశారు.

టైలర్స్ అసోసియేషన్ సారధ్యంలో

శ్రీకాళహస్తి, జనవరి 26 ప్రభాతవార్త

శ్రీకాళహస్తి టైలర్స్ అసోసియేషన్ సారధ్యంలో శుక్రవారం గణతంత్ర దినో త్సవం ఘనంగా నిర్వహిం చారు. జాతీయ జెండాను శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మ కర్తల మండలిచైర్మన్‌అంజూరు తారక శ్రీనివాసులు ఆవిష్కరించారు. మహానీయుల చిత్రపటాలకునివాళులర్పిం చారు. ఈకార్యక్రమాల్లో టైలర్స్ అసోసియేష న్‌కు చెందిన ప్రముఖులు చాన్‌బాషా, సుబ్రమణ్యం, మల్లికార్జున్, ఆశోక్, రాజా, ఫజరుల్లా సెల్వనాగ, కృష్ణ, సుధ, అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

దేవాలయాలు ధర్మానికి పరిరక్షణకు ప్రతీకలు

శ్రీకాళహస్తి, జనవరి 26 ప్రభాతవార్త

దేవాలయాలు ధర్మానికిపరిరక్షణకు ప్రతీకలని వీటిని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. శుక్రవారం ఆలయ పరిపాలనా భవనంలో గణ తంత్ర వేడుకలు జరిపారు. ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీని వాసులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ ఇక్కడ పని చేసేవారందరూ భక్తులను భగవంతులుగా పరిగ ణించి సేవలందించాలన్నారు. ఆలయ ప్రతినిధులు ధర్మాన్ని కాపాడుటకు బాధ్య తగా వ్యవహరించాలన్నారు. ఉద్యోగులు ధర్మం, న్యాయం, నిజాయితితో విధులు నిర్వహించి అందరికిస్ఫూర్తిదా యం, మార్గదర్శకం కావాలన్నారు. ఈ కార్యక్రమ ల్లో ఆలయ డెప్యూటీ ఇఓ వెంకటసుబ్బయ్య, ఎసి మల్లికార్జున్ ప్రసాద్, ఎఇఓలు సతీష్‌మాలిక్, లోకేష్‌రెడ్డి, ఇఇ నూకారత్నం, ఆలయ సూపరింటెండెంట్ నాగభూషణం యాదవ్, టెంపుల్‌ఇన్‌స్పెక్టర్లుసుదర్శనం నాయుడు, హరియాదవ్, సుబ్రమణ్యం యాదవ్, సుదర్శనం రెడ్డి, ఎస్‌పిఎస్, హోంగార్డు, ఆల

లబ్దిదారులకు రూ.1,897 కోట్ల మెగా చెక్కులు అందజేత

చిత్తూరు, జనవరి 26 ప్రభాతవార్త: గణతంత్ర దినోత్సవ వేడుకలు పురస్కరించుకొని జిల్లా పోలీసు పెరేడ్ మైదానంలో శుక్ర వారం జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ సగిలిషన్మోహన్ వివిధ శాఖల నుండి ప్రభుత్వ అభి వృద్ధి, సంక్షేమ పథకాలకు సంబంధించి లబ్దిదారులకు 1,897 కోట్ల రూపాయల ఆస్తులు, చెక్కులు పంపిణీ చేశారు. జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖద్వారా బ్యాంకు లింకేజీ కింద 15, 060 స్వయం సహాయక సంఘాలకు 1,429 కోట్ల రూపాయలు, స్త్రీ నిధి కింద 28,067 మంది స్వయం సహాయక సంఘ మహిళలకు రూ.186 కోట్లను లబ్దిదారులకు కలెక్టర్ చెక్కులు పంపణీ చేశారు. అలాగే మెప్మా ద్వారా బ్యాంకు లింకేజీ కింద 1,921 స్వయం సహాయక సంఘ సభ్యులకు రూ.281 కోట్ల మెగా చెక్కును లబ్దిదారులకు కలెక్టర్ అందజేశారు. అలాగే విభిన్న ప్రతిభావంతుల శాఖ ద్వారా 10 మంది లబ్దిదారులకు రూ.174 లక్షలతో లాప్‌ట్యాప్, ట్రైసైకిళ్ళు, వీల్ ఛైర్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ రెడ్డప్ప, జడ్పీ ఛైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఇ.భీమారావు, ఎస్పీరిశాంత్‌రెడ్డి, జాయింట్‌కలెక్టర్ పి.శ్రీనివాసులు, డిఎఫ్ఓ చైతన్యకు మార్‌రెడ్డి, మేయర్ అముద, జిల్లా న్యాయ సేవాదికార సంస్థ కార్యదర్శి ఐ.కరుణకుమార్, జడ్పీ సిఇఓ ప్రభాకర్‌రెడ్డి, జడ్పీ వైస్ ఛైర్మన్ రమ్య, ట్రైనీ డివ్యుటీ కలెక్టర్ లక్ష్మీప్రసన్న, ఇతర జిల్లా స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకొన్న వ్యవసాయశాఖ శకటం

చిత్తూరు, జనవరి 26 ప్రభాతవార్త: గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా పోలీసు పెరేడ్ మైదానంలో ఏర్పాటు చేసిన శకటాల ప్రదర్శనలో వ్యవసాయశాఖ శకటం ప్రథమ బహుమతిని కైవసం చేసుకొంది. పోలీసు పెరేడ్ మైదానంలో వివిధ శాఖలు ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలు అద్దం పట్టేలా శకటాల ప్రదర్శన చేపట్టాయి.ఈ శకటాల ప్రదర్శనలో విద్యాశాఖ ద్వితీయ బహు మతి కైవసం చేసుకోగా చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్ శకటము తృతీయ బహుమతిని కైవసం చేసుకుంది. శకటాల ప్రదర్శనలో పోలీసు శాఖ, అగ్నిమాపక శాఖ, పురపాలకశాఖ, వ్యవసాయ శాఖ, జిల్లా పరిషత్, వీక్షిత్ భారత్ సంకల్పయాత్ర, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, గృహ నిర్మాణం, పౌర సరఫరాల శాఖ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, జిల్లా విద్యాశాఖ, పంచాయతీరాజ్ శాఖల్లో అమలు జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ఆయా శాఖలు శకటాలు ఏర్పాటు చేసి గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ప్రదర్శించాయి. శకటాల ప్రదర్శనలో మొదటి బహుమతి సాధించినజిల్లా వ్యవసాయ శాఖ తరపున జిల్లా వ్యవ సాయ అధికారి డాక్టర్ మురళీకృష్ణ, రెండవ బహుమతి సాధించిన విద్యాశాఖ శకటము తరపున జిల్లా విద్యాశాఖ అధికారి విజయేంద్రరావు, మూడవ స్థానంలో నిలిచిన చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్ తరపున కమీషనర్ డాక్టర్ జె.అరుణలకు కలెక్టర్ సగిలి షన్మోహన్ మెమెంటోలు అందజేశారు.

జడ్పీలో ఘనంగా రిపబ్లిక్ డే వేడుకలు

చిత్తూరు, జనవరి 26 ప్రభాతవార్త: జిల్లా పరిషత్ కార్యాలయ ఆవరణలో శుక్రవారం గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జడ్పీ ఛైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు, జడ్పీ సిఇఓ ప్రభాకర్‌రెడ్డి, జడ్పీ వైస్ ఛైర్మన్ రమ్య, జడ్పీ మహిళా స్టాండింగ్ కమిటీ ఛైర్మన్ భారతిలు డాక్టర్ బిఆర్ అంబేద్కర్, మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. జడ్పీ ఛైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు కార్యాలయ ఆవరణలో జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో పిఆర్ఐ ఇఇచంద్రశేఖర్‌రెడ్డి, పిఐయు ఇఇ రమణయ్య, డిఇలు భోగారెడ్డి, మహేష్‌కుమార్‌లు, డిఎల్‌డిఓ రవికుమార్, జడ్పీ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

స్విమ్స్‌లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

తిరుపతి టౌన్, జనవరి 26 ప్రభాతవార్త : స్విమ్స్ యూనివర్సిటిశ్రీపద్మావతి మహిళా వైద్య కళాశాలలో ఏర్పాటు చేసిన క్రీడమైదా నంలో గణతంత్ర దినోత్సవాన్నిఘనంగా నిర్వహించారు. స్విమ్స్ మెడికల్ సూప రింటెం డెంట్ డా. రామ్,స్విమ్స్ సంచాలకులు, ఉపకులపతి డాక్టర్ ఆర్‌వి మోహన్ జాతీయప తాకావిష్కరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్విమ్స్ నందు విశేష ప్రతిభ కనబరిచిన ఫ్యాకల్టీ, పిజి రెసిడెంట్ శాశ్వత,అడహాక్‌ఉద్యోగులు మొత్తం 45 మందికి శాశ్వ త ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను అందజేసారు. అదే విధంగా టిటిడి శ్రీ లక్ష్మి శ్రీనివాస మాన్ పవర్ కార్పొరేషన్ ఉద్యోగులకు కూడా ఈ నెల 25న టిటిడి స్వేత భవనంలో జరిగిన కార్యక్రమంలో 73 మందికి ప్రశంసా పత్రాలను అందచేశామన్నారు. స్విమ్స్‌లో ఇటీవల జరిగిన అవయవదానం మార్పిడిలో కీలక పాత్ర పోషించిన డాక్టర్ సత్యవతి, మెడికో సోషల్ వర్కర్ ఎస్‌విఎస్ ప్రసాద్‌కు టిటిడి వారి చేతుల మీదుగా ప్రశంసాపత్రాలను అందజేసారు. ఈ కార్యక్రమంలో స్విమ్స్ వైద్యులు, వైద్య, వైద్యేతర సిబ్బంది, వివిధ విభాగాధిపతులు, విద్యార్థినీ విద్యార్థులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు వెంటే వెనుకబడిన వర్గాలు - డా॥ కంచర్ల శ్రీకాంత్

శాంతిపురం, జనవరి 26 ప్రభాతవార్త : కుప్పం నియోజకవర్గంలోని బిసిలు తెదేపా అధినేత చంద్రబాబు నాయుడు వెంటే ఉన్నారని ఈసారి కుప్పంలో లక్ష ఓట్ల మెజార్టీ రావడం తథ్యమని ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. శుక్రవారం శాంతిపురంలో జరిగిన జయహో బిసి సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సిఎం జగన్ పాలనలో బిసిలకు తీరని అన్యాయం జరిగిందన్నారు. కుప్పంలో బిసిలను ఆదుకుంది చంద్రబాబేనన్నారు. కుప్పంలో అక్రమ గ్రానైట్, ఇసుక, భూ ద ందాల్లో వచ్చిన సొమ్మును ఎన్నికల్లో వైకాపా నేతలు పంచుతారని ప్రజలు గమనించాలనికోరారు. అంతకు ముందు శాంతిపురంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వ హించారు. కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు, ఇన్‌చార్జ్ పిఎస్ ముని రత్నం, రాష్ట్ర నేతడా॥ సురేష్‌బాబు, నేతలు విశ్వనాథ నాయుడు, జనార్ధనరెడ్డి, ఉదయ్ కుమార్, గోవిందరాజులు, ఎల్.జయరాంరెడ్డి, మణి, శేఖర్, కేశవులు, మునేగౌడు, రామకృష్ణ, మురళి, చలపతి, అర్జునప్ప, నామాలప్ప, గోపాల్, సింగిరి శ్రీనివాసులు, జయప్ప, అనసూయ, చంద్రకళ, సుగుణమ్మ, శ్యామల, రూప, పొలారాణి పాల్గొన్నారు. కాగా కుప్పం తెదేపా కార్యాలయంలో ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్, ఇన్‌చార్జ్ పిఎస్ మునిరత్నం, రాష్ట్ర నేత డా॥ బిఆర్ సురేష్‌బాబు పతాకావిష్కరణ చేశారు.కుప్పం కాంగ్రెస్ కార్యాలయంలో డిసిసి అధ్యక్షుడు పోటుగారి భాస్కర్ పతాకావిష్కరణ చేశారు.

పేదల భూములను ఆక్రమిస్తే సహించేది లేదు

-. సిద్ధప్పనూరులో ఉద్రిక్తత !!

కుప్పంరూరల్, జనవరి 26 ప్రభాతవార్త : ఏళ్ల తరబడి నమ్ముకున్న భూమిని టిడిపి సానుభూతిపరులంటూ తమ నుంచి అక్రమంగా భూమిని తీసుకుని చదును చేస్తున్నారని ఓ రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. గ్రామస్తులు పలువురు అతనికి మద్దతు పలకగా గ్రామంలో కొంత ఉద్రిక్తత నెలకొంది. స్థానికుల కథనం మేరకు వివరాలిలా..కొటాలూరు పంచాయతీ సిద్ధప్పనూరులో మాణిక్యం అనే రైతు కుటుం బానికి నాలుగు ఎకరాల భూమి ఉంది. అయితే ఇతనికి ఎలాంటి సమాచారం ఇవ్వక జగ నన్న కాలనీ కోసమని బలవంతంగా భూమిని అధికారులు చదును చేయడం మొదలు పెట్టారు. భూమిలో ఉన్న చెట్లను కూడా నేలకూలా ్చరని బాధిత రైతు వాపోయాడు. తాము కేవలం టిడిపికి అనుకూలంగా ఉన్నామని తమ భూములకే అధికార పార్టీ నేతలు ఎసరు పెట్టాలని చూడడం దారుణమన్నారు. వన్నియకుల క్షత్రియులను ఉద్ధరిస్తామంటున్న ఎమ్మె ల్సీ భరత్ కులానికి చెందిన వారమే అయినా తమ భూమిని అక్రమంగా చదును చేయడం పట్ల వాపోయాడు. గ్రామంలో ప్రభుత్వ భూములు పలుచోట్ల ఉన్నా కేవలం తన భూములే అధికారులకు, అధికార పార్టీ నేతలకు ఇళ్ల స్థలాల కోసం కన్పించాయా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీసం పంచాయతీ అనుమతి కూడా లేకనే తమ భూమిలో లేఔట్ వేయాలని చూడడ ం దారుణమన్నారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు గ్రామానికి చేరుకుని నచ్చజెప్పారు. దీంతో సమస్య తాత్కాలికంగా సద్దు మణిగింది.

తొండమాన్‌పురం ఆలయాభివృద్ధికి సహకరించండి

శ్రీకాళహస్తిరూరల్,జనవరి 26 ప్రభాతవార్త : శ్రీకాళహస్తి మండలం తొండమాన్ పురంలో వెలసిన శ్రీదేవి, భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి ఆలయఅభివృద్ధికి ప్రత్యేక నిధులు టిటిడి నుంచి అందించి సహకరించాలని గ్రామ స్థులుశుక్రవారం టిటిడి చైర్మెన్ భూమన కరుణాకర్‌రెడ్డిని అభ్యర్థిం చారు. గ్రామస్తులు సర్పంచ్ బర్రె హేమభూషణరెడ్డి, కందాటి శేఖర్‌రెడ్డిల సారధ్యంలో వినతి పత్రం అందించారు. ఈ నేపథ్యంలో ఆలయానికి వెళ్ళు రోడ్డు మార్గం బాగా దెబ్బతిందని బాగు చేయటానికి ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని కోరారు. ప్రతి రోజూ ధూపదీప నైవేద్యాలు అందిస్తున్నారని అంతేకాక ప్రతినిత్యం ఆలయానికి భక్తుల రాక పెరిగిందని ప్రసాదాల తయారికి పోటు ఉంది కానీ తయారు చేయటానికి వంట మనుషుల్లేదని ఆయన దృష్టికి తెచ్చారు.కళ్యాణ వేదికలో నిత్య కళ్యాణానికి చర్యలు తీసుకోవాలని కోరారు. టూరిజం శాఖ నుంచి టిటిడి అతిథి గృహం తీసుకున్నారని కానీ దాని బాగోగులు పట్టించు కోవటం లేదని చైర్మెన్ దృష్టికి తెచ్చారు. తొండమాన్‌పురంఆలయాన్ని కపిల తీర్థం ఆలయాల గ్రూప్ నుంచి తిరుచానూరు గ్రూప్‌కు మార్చాలని కోరుతూ విన్నవించారు. ఈ సందర్భంగా సర్పంచ్‌తో పాటు కందాటి శేఖర్‌రెడ్డి, డాక్టరన నారాయణరెడ్డి, దామోదరెడ్డి, సద్మనాభరెడ్డి, కృష్ణయ్య, సంజీవయ్య, మాధవరెడ్డిలు కరుణాకరెడ్డిని ఆలయం నుంచి ప్రసాదాలు అందించారు. తొండమాన్‌పురం ఆలయం మహిమాన్వితమైనదని కాబట్టి తాను పరిశీలించి అన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టగలమని కరుణాకర్‌రెడ్డి భరోసా ఇచ్చారు.

అంకితభావ సేవలకు ఎస్‌పిడిసిఎల్ గుర్తింపు

తిరుపతి,జనవరి 26ప్రభాతవార్త : ఎస్‌పిడిసిఎల్ పరిధిలో వినియోగదారులకు మెరుగైనసేవలందించిన ఉద్యోగులు, అధికారులను గుర్తించిఅభినందనలు, ప్రశంసాపత్రాలు ఎస్‌పిడిసిఎల్ సిఎండి కె.సంతోషరావు అందించారు. తిరుపతిలోని ఎస్‌పిడిసిఎల్ కార్పొరేట్ కార్యాల యంలోశుక్రవారంగణతంత్రదినోత్స వం సందర్భంగా జాతీయజెండాను ఎగుర వేశారు.అంబేద్కర్‌విగ్రహానికి నివాళులర్పించారు. వినియోగ దారులకు మెరుగైనసే వలకు సంస్థ వాట్సాప్, చాట్బోట్, రైతునేస్తం సేవలను అందుబాటులోకి తీసుకు వచ్చిందని తెలిపారు. అత్యుత్తమసేవలందించిన చీఫ్ జిఎంలు కె.గురవ య్య,కెఆర్ఎస్ ధర్మజ్ఞాని, జిఎంలుసి. శారద, సిహెచ్ రామచంద్రరావు, ఎం.గోపాల కృష్ణ, ఎస్ఈలు ఎం.కృష్ణారెడ్డి, ఎం.ఉమాపతి, వి,విజయన్, కంపెనీ సెక్రటరీ బివిఎస్ ప్రకాష్‌తోబాటు పలువురు ఉద్యోగులకు సిఎండి సంతోషరావు, డైరెక్టర్ ప్రాజెక్ట్సు,ఐటికె.శివప్రసాదరెడ్డి,డైరెక్టర్లు విఎన్ బాబు, ఎన్‌విఎస్ సుబ్బ రాజు,ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు డిఈలు, డిఈఈలు, ఏఈలు, ఉద్యోగులు,సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు భద్రతా నియమాలపై విద్యార్థులకు అవగాహన

రొంపిచర్ల,జనవరి 26 ప్రభాతవార్త: పట్టణంలోనని ఆకాష్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు గణతంత్ర దినోత్స వ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులందరూ జాతీయ నాయకుల వేషధారణలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు రోడ్డు భద్రతా నియాలపై విద్యార్థులకు అవగాహన వచ్చే విధంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పలుపులేటి ద్వారక, ప్రిన్సిపల్ సి.వందనారెడ్డి, పాఠశాల ఇన్‌చార్జి మురళి, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

గంగాభవానీకి రాహుకాలాభిషేకం

బోయకొండ(చౌడేపల్లి), జనవరి 19 ప్రభాతవార్త : శక్తిక్షేత్రం బోయకొండగంగమ్మ ఆలయంలో గంగాభ వానీకి రాహుకాలా భిషేకం జరిగింది. అనంతరం పాత కళ్యాణకట్ట భవనంలో భక్తుకు అన్నదాన శిబిరాన్ని ఏర్పాటు చేసారు. శిబిరానికి పలమనేరుకు చెందిన సిఎస్.నవీన్‌కుమార్‌అతని మిత్రలు కూరగాయలు, అన్న దానప్రసాదానికి మదనపల్లి అషితారెడ్డి రూ. 50వేలు, శుక్రవారం అన్నదానానికి పలమనేరు సిఎన్ఆర్ టమోటామండి సి.నాగిరెడ్డి రూ. 12,105లు విరాళంగా అందించారు. ఆలయ ఛేర్మన్ నాగరాజరెడ్డి, ఇఓ చంద్రమౌళి, ధర్మకర్త మండలి సభ్యులు రాజేష్, రామదాసు, బుడ్డమ్మ, అధికార, అర్చక, సిబ్బంది వసతులు సమకూర్చారు.

కలెక్టర్‌చే స్టాల్స్‌పరిశీలన

చిత్తూరు, జనవరి 26 ప్రభాతవార్త: గణతంత్ర దినోత్సవం పురస్కరించుకుని జిల్లా పోలీసు పెరేడ్ మైదానంలో వివిధ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను శుక్రవారం కలెక్టర్ సగిలి షన్మోహన్, ఎస్పీ రిశాంత్‌రెడ్డి, జడ్పీ ఛైర్మన్‌గోవిందప్ప శ్రీనివాసులు, ఎంపీ రెడ్డప్పలు పరిశీ లించారు. జిల్లా వ్యవసాయ శాఖ, ఉద్యావన, పట్టుపరిశ్రమల శాఖలు, ఐసిడిఎస్, డ్వామా, టిడ్కో, విభిన్న ప్రతిభావంతుల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ, మెప్మా, సమాచార పౌర సంబంధాల శాఖ, పోలీస్ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలించారు.

కుప్పంలో బాహుబలి విలన్ ప్రభాకర్ సందడి

కుప్పం, జనవరి 26 ప్రభాతవార్త : బాహుబలి సినిమాలో విలన్‌గానటించిన నటుడు ప్రభాకర్ శుక్రవారం కుప్పం లో సందడి చేశారు. ఓ చిత్ర షూటింగ్ నిమిత్తం ఆయన కుప్పంకు విచ్చేశారు. స్థానిక బస్టాండు వద్ద కొంత మేర చి త్రీకరణ చేశారు. ప్రభాకర్‌ను చూసేందుకు జనం ఎగబడ్డారు. పలువురు నాయకులు ప్రభాకర్‌ను కలిశారు.

పద్మావతీ అమ్మవారికి ఘనంగా ఊంజల్‌సేవ

నారాయణవనం, జనవరి 26 ప్రభాతవార్త : నారాయణ వనం కల్యాణవెంకటేశ్వరుని ఆలయంలో శుక్రవారం భక్తుల సందడి అధికమైంది. అమ్మవారిని, స్వామివారిని తిరు ప్పావై సేవలతో మేల్కొలిపి, నిత్యకైంకర్యాల అనంతరం సుగంధద్రవ్యాలతో అభిషేకించి భక్తులకుదర్శన భాగ్యం కల్పించారు. సాయంత్రం తిరుచ్చి వాహనంపై అదిరోహించి ఊరేగించారు. సాయంత్రం ఊంజల్‌సేవ నిర్వహించారు.

మహనీయులను స్మరించుకుందాం : మేయర్

తిరుపతి కార్పొరేషన్, జనవరి 26, ప్రభాతవార్త : మనకు స్వాతంత్ర్యం రావడానికి కృషి చేసిన మహనీయులందనీ స్మరించుకుందామని నగర పాలక సంస్థ మేయర్ డా. శిరీషఅన్నారు. తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ కార్యాల యంలో శుక్రవారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను కమిషనర్ హరిత ఆవిష్కరించగా, మేయర్ డాక్టర్ శిరీష, డిప్యూటీ మేయర్ ముద్రనారాయణ ముఖ్య అతిథిలుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ఎందరో త్యాగాలు, పోరాటాల ఫలితంగా మనకు స్వాతంత్ర్యం వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఆంజీనేయులు, డిప్యూటీ కమిషనర్‌చంద్రమౌళీశ్వర రెడ్డి,ఎంఈలు చంద్రశేఖర్, వెంకట్రా మిరెడ్డి, డిఈ విజయకుమార్ రెడ్డి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్ రెడ్డి, ఆర్వోలు కెఎల్ వర్మ, సేతుమాధవ్, మేనేజర్ చిట్టిబాబు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

మళ్ళీ జగనన్నను సిఎం చేద్దాం : ఎంపి గురుమూర్తి

నారాయణవనం, జనవరి 26 ప్రభాతవార్త : వచ్చే ఎన్నికల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సిఎంను చేయడానికి అందరం కష్టపడి పనిచేద్దామని తిరుపతి ఎంపి, సత్యవేడు నియోజకవర్గ సమన్వయకర్త ఎం గురుమూర్తి అన్నారు. స్థానిక ఎంపిడిఓ కార్యాలయం ఆవరణలోని బిసి కమ్యూనిటీ హాల్‌లో మండల స్థాయినాయకులు, కార్యకర్తల పరిచయం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం జగనన్న సైనికులుగా మనమందరం కలిసి కట్టుగా పని చేసిసత్యవేడు ఎమ్మెల్యే, తిరుపతి ఎంపి స్థానాలను కైవసం చేసుకుందా మన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పి దివాకర్‌రెడ్డి, మండల వైకాపా కన్వీనర్ ఇ సొరకాయులు, ప్రధాన కార్యదర్శి కోనేటి బాబు, నాయకులు టి ఊరప్ప, సాయిరవి, గురుస్వామి, కుప్పస్వామిరెడ్డి,పరంధామరెడ్డి,లక్ష్మణన్,మనోహర్, దిల్లీ, మోహన్, మురుగేశం, అయ్యప్ప, ఆరుముగం, కార్యకర్తలు పాల్గొన్నారు.

తిరుమాడ వీధులలో విహరించిన శ్రీ పద్మావతి దేవి

తిరుచానూరు, జనవరి 26 ప్రభాతవార్త : తిరుమాడ వీధిలలో శ్రీ పద్మావతి దేవి తిరిచ్చి పై విహరిస్తూ భక్తులకు అభయమిచ్చారు. తిరుచానూరులోని పద్మావతి అమ్మవారి ఆలయంలో ప్రతి శుక్రవారం సేవలో భాగంగా అమ్మవారిని సుప్రభాతంతో మేలుకొలిపి సహస్రనామార్చన నిత్యార్చన నిర్వహించారు. అనంతరం ఆలయ ముఖమండపం వద్ద వైభవంగా కళ్యాణోత్సవం చేపట్టారు. సాయంత్రం అమ్మవారి ఉద్యానవనంలో వివిధ సుగంధద్రవ్యాలతో స్నపన తిరుమంజనం శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం అమ్మవారిని సుందరంగా అలంకరించి తిరిచ్చి పై తిరుమాడ వీధులలో విహరించారు. యాత్రికులు, స్థానిక భక్తులు హారతులతో మొక్కులు చెల్లించు కున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇన్‌స్పెక్టర్ గణేష్, ఐఐ రామమోహన్, అర్చకులు ఇతర టిటిడి సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు పెండింగ్ బకాయిలు చెల్లించాలి - ఎస్టీయూ

నగరి, జనవరి 26 ప్రభాతవార్త: ఉద్యోగ, ఉపాధ్యాయులకు రావలసిన ఆర్థిక బకాయిలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని ఎస్టీయూ ఉపాధ్యాయ వాణి ప్రధాన సంపాదకులు గాజుల నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక పీసీఎన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎస్టీయూనగరి డివిజన్ సమావేశం నిర్వహించారు. ఈ సమా వేశానికి ముఖ్య అతిథిగాఆయన పాల్గొని మాట్లాడు తూ ఉపాధ్యా యులకు రావలసిన కరువు భత్యం బకాయిలు, పీఆర్సీ బకాయిలు, పీఎఫ్ లోన్లు వంటి వాటిని సకాలంలో చెల్లించకుండా ప్రభుత్వం మానసికంగా హింసిస్తోందని ఆరోపించారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు హేమ చంద్రారెడ్డి మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలలో 3,4,5 తరగతులను ఉన్నత పాఠశాలలో మెర్జింగ్ చేసి రాష్ట్రంలో విద్యా వ్యవస్థనే నిర్వీర్యం చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. సమావేశంలో రాష్ట్ర కౌన్సిలర్ సుబ్రహ్మణ్యం, జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి కలికిరి పవన్ కుమార్‌రెడ్డి, జిల్లా నాయకులు గంగామోహన్, మహేంద్రన్, గణేశన్, గిరిబాబు, మోహన్, అక్బర్, అరుణ్‌కుమార్,మండల నాయకులు లక్ష్మీనారాయణ, రాజశేఖర్, పురుషోత్తం, రమేష్, సురేష్, మురళి, వేణు, శ్రీదేవి, లలిత, బాబు, రామనాథం, తిరుమలేష్, శ్రీనివాసులు, నందకుమార్ తదితరులు పాల్గొన్నారు.

జగన్ వాఖ్యల వెనుక ఓటమి భయం : గాలి భానుప్రకాశ్

నగరి, జనవరి 26 ప్రభాతవార్త : వచ్చే ఎన్నికల్లో ప్రజా తిరుగుబాటు తప్పదని తెలుసుకున్న ముఖ్యమంత్రి జగన్మో హనరెడ్డి పదవి దిగిపోవడానికి ఆ తర్వాత అవినీతి సొమ్ముతో పారిపోవ డానికి సిద్దంగా వున్నారని తెలుగుదేశం నగరి నియోజకవర్గఎమ్మెల్యే అభ్యర్థి గాలి భానుప్రకాశ్ తెలిపారు. స్థానిక టిడిపి కార్యాలయంలో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల్లో ఓటమి తప్పదని అర్థమైన జగన్‌హ్యాపీగా దిగిపోతానని కొత్త డ్రామాకు తెరలే పారని ఎద్దేవా చేశారు. ఐదేళ్ల వైసిపి పాలనలో రాష్ట్రం రూ. 10 లక్షల కోట్ల అప్పుల్లో కూరుకుపోయిందని ఉద్యోగులకు జీతాలిచ్చే పరిస్థితి కూడా లేని దుస్థితికి రాష్ట్రాన్ని సహజ వనరులను దోచుకుని రూ. 4 లక్షల కోట్లు వెనకేసుకున్నారని ఆరోపించారు. రాష్ట్రానికి కొత్త పరిశ్రమలు తీసుకురాక పోగా వున్న పరిశ్రమలను వెళ్లగొట్టి నిరుద్యోగాన్ని పెంచారని తెలిపారు. అధ్వాన్న స్థితిలోవున్న రాష్ట్రాన్ని నడపడం ఎలాగో తెలియక, దానిని కవర్ చేసు కునేందుకు సంతోషంగా దిగిపోతానని చెబుతున్నాడని, అయితే వైసిపిని ఎప్పుడు గద్దె దించి రాష్ట్రాన్ని బాగు చేసుకుందామా అని ప్రజలు ఎదురుచూస్తున్నారని తెలిపారు. సమావేశంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు అధ్యక్షుడు రమేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

నాలుగు దశాబ్దాల రోడ్డు సమస్యకు పరిష్కారం

పనులు ప్రారంభించిన మంత్రి రోజా

నగరి, జనవరి 26 ప్రభాతవార్త: నాలుగు దశాబ్దాల రోడ్డు సమస్యకు పరిష్కారం చూపినట్లు మంత్రి రోజా అన్నారు. నగరి నాగలాపురం రోడ్డు నుంచి ఇరుగువాయి గ్రామానికి రూ.1.08 కోట్ల నిధులతోనిర్మించే ఆర్‌అండ్‌బీ(బీటీ) రోడ్డుపనులకు శుక్రవారం ఆమె ప్రారంభించి నిర్మాణ పనులను పరిశీ లించారు. ఈ సందర్భంగా ఆమెమాట్లాడు తూ ప్రజలకు అవసరమయ్యే పనులను చేసిపెట్ట డంలో తమ ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుందన్నారు. గత పాలకులను అరచేతిలో వైకుంఠం చూపుతూ ప్రజలను మభ్యపెట్టడం తమకు చేతకాదన్నారు. తాము చేపట్టే అభివృద్ధి చేతల్లోనే కనిపిస్తుంది తప్ప మాటల్లో కాదన్నారు. ప్రస్తుతం నగరి, నాగలాపురం రోడ్డు నుంచి ఇరుగువాయి వరకు రెండు కి.మీ దూరం వరకు నిర్మించే ఈ రోడ్డు గోవిందప్పనాయుడు కండ్రిగ, ఎస్టీ కాలనీ, ఇరుగువాయి, ఎస్సీ కాలనీ, ఆరూరు, ఆరూరు సెంటరు అంటూ సుమారు 600లకు పైగా కుటుంబాలకు ఉపయోగపడుతుందన్నారు. ఎన్నో ఏళ్ళ ఎదురు చూపైన రోడ్డు సమస్య పరిష్కారం కావడంతో గ్రామస్థులు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ రవి, నింద్ర మండల పార్టీ కన్వీనర్ వేణురాజు, సచివాలయ కన్వీనర్ దామునాయుడు, మురళి, మధు, గోవింద, శేఖర్, రఘు, లక్ష్మిపతి, ఇరుగువాయి, జీఎన్ కండ్రిగ, వైసీపీ శ్రేణులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

కోటలో పలుచోట్ల ఎగరని జెండా..!

కోట, జనవరి 26 ప్రభాతవార్త : కోట మండలంలోని పలు ప్రభుత్వ కార్యాలయాల్లో మువ్వన్నెల జెండా ఎగురవేయలేదు. గణతంత్ర దినోత్స వాన్ని పురస్కరించుకొని దేశ వ్యాప్తంగా వివిధ కార్యక్రమాలు చేయడం ఆనవాయితీ. ఈ క్రమంలో కోటలోని ఐ